





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ప్రముఖ సంగీత దర్శకులు శివమణి అమరావతి సి.ఎం. క్యాంప్ కార్యాలయంలో కలిసి తన కుమారుడి వివాహానికి రావాల్సిందిగా సీఎం కు ఆహ్వానపత్రిక అందించారు

-అమరావతి,జూన్ 17 (వార్తాప్రభ) :


సంపుటి : 24 | సంచిక : 101 | ది.18-6-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### – ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు



ఫైల్ ఫోటో



**అమరావతి,జూన్ 17 (వార్తాప్రభ) :** ఈనెల 21వ తేదీన అంతర్జా తీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసి ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోను న్నామని తెలిపారు.ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవం తంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహిం చాలని నిర్ణయించామన్నారు.గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నామన్నారు.యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ,మరియు ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని,ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన మరియు సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. శారీరకంగా మరియు మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన,ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారన్నారు.ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు. యోగా ద్వారా మనం స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా,వేగంగా సాధించ గలుగుతామన్నారు.దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా,బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా పంచాయితీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. దీనివల్ల పిల్లలు,యువత, మహిళలు మరియు పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా వల్ల ప్రయోజనాలు పొంది,ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచు కోగలరన్నారు. అందరం కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంతో ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవడానికి గొప్ప ప్రేరణనిస్తుందని ప్రధాని గట్టిగా విశ్వసిస్తున్నానన్నారు.యోగా ద్వారా వారు మరింత ఆరోగ్యకరమైన,ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆశిస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

## సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ

- ఏడాదిలోగా రాష్ట్రంలో 3 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'
- అక్టోబర్ 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం
- 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు
- వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు
- 'సర్క్యులర్ ఎకానమీ'పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, జూన్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా... రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మొదటగా రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని, అలాగే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్కు'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని చెప్పారు.

**11 రంగాలు, 3 శాఖలపై ప్రధానంగా దృష్టి...** సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశు సంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చేఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలని నిర్దేశించారు.

**ప్లాస్టిక్ రహిత నగరాలు :** ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండి... 4 నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని చెప్పారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

**మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు..** జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ – పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు-ఆక్వా-పౌల్ట్రీ ఈ మూడు రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329

- 8లో






## నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్!

- ఏపీలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు పెంపునకు మార్గం సుగమం



**అమరావతి,జూన్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది.దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జన గణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనుంది.రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి.

**జన గణనతో ముడిపెట్టిన కేంద్రం..** జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ స్థానాల పునర్విభజనకు 2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ

- 8లో

## ఉద్యోగ సంఘాలు సామాజిక బాధ్యత వహించాలి

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా



**విజయవాడ, జూన్ 17 (వార్తాప్రభ) :** సంఘాలు కేవలం ఉద్యోగ సంబంధిత అంశాలకే పరిమితం కాకుండా సమాజం అభివృద్ధికి కూడా తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా అన్నారు. సంఘాలు నైతిక నాయకత్వం, పారదర్శకత, ప్రజాసేవ విలువలపై దృష్టి సారిస్తూ, తమ సభ్యుల హితాన్ని కాపాడేలా వ్యవహరించాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులతో మీనా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంఘం తరఫున మీనాకు సత్కారం నిర్వహించి, శాఖాభివృద్ధికి ఆయన అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో జరిగిన ఎన్నికల ద్వారా డాక్టర్ ఆర్.ఎస్. కుమారేశ్వరన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బొడపాటి నరసింహులు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఇతర కీలక పదవుల్లో డి. రాజశేఖర్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, శ్రీలత కోశాధికారిగా, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్యలు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అజయ్ సింగ్, శ్రీధర్ రాయ్, జల్లి రమేష్ సంయుక్త కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగా అరుణ కుమారి, చంద్రశేఖర్ రెడ్డి, రేణుక, బి. సుబ్బారావు ఎన్నికయ్యారు. నూతన బృందం శాఖతో సమన్వయంతో, నైతికతతో పనిచేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ అధికారుల హితాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది.

## కుప్పంలో మహిళపై దాడి

- అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేసిన ఘటన చంద్రబాబు ఆగ్రహం



**చిత్తూరు,జూన్ 17 (వార్తాప్రభ) :** కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టి దాడి చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ ఘటనపై ఇప్పటికే జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలను హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక పరిధిలోని నారాయణపురానికి చెందిన తిమ్మరాయప్ప అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అప్పుల భారం భరించలేక ఊరు విడిచిపెట్టి వెళ్లిపోగా.. అతని భార్య శిరీష పుట్టిల్లు శాంతిపురం మండలం కెంచనబల్లలో ఉంటూ బెంగళూరులో కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని పోషిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నారాయణపురం పాఠశాలలో కుమారుడి టీసీ తీసుకునేందుకు వచ్చిన శిరీషను మునికన్నప్ప, అతని భార్య మునెమ్మ, కుమారుడు రాజా, కోడలు జగదీశ్వరి పట్టుకొని.. భర్త తీసుకున్న డబ్బు చెల్లించాలని ఆమెతో వాగ్వాదానికి దిగారు. శిరీషను చెట్టుకు కట్టి దాడి చేయగా.. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను విడిపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మండల కేంద్రంలో అర్హత పొందని దరఖాస్తులు 344



**విస్సన్నపేట,జూన్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 344 మంది విద్యార్థిని విద్యార్థులకు సంబంధించి తల్లుల ఖాతాకు సంబంధిత సొమ్ము జమ కాలేదని విశ్వసినీయంగా తెలిసింది. నాలుగు చక్రాల వాహనాలు, విద్యుత్ వాడకం 300 యూనిట్లు, 75% హాజరు తదితరాలను పరిగణలోకి తీసుకొని అర్హులు,అనర్హుల జాబితాను తయారుచేసినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలలోనే సంబంధిత పథకము లబ్ధి పొందని వారి పేర్లకు సంబంధించి తగు కారణాలను తెలియజేసే జాబితాను విద్యార్థుల కుటుంబాలకు అందించాలని దీనివలన గ్రామ ప్రాంతాలలో ఉన్న విద్యార్థుల కుటుంబాలు సంబంధిత కారణాల కొరకు మండల కేంద్రాలకు రావడం వలన మరియు ధనం కూడా నష్టపోయే పరిస్థితి ఉంటుందని సమగ్ర సమాచారాన్ని విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసించే పాఠశాలలోనే అందించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మురుగు కాలువలో తూడు గుర్రపు డెక్క తొలగింపు



**పెడన,జూన్ 17 (వార్తాప్రభ) :** ఇటీవల పడిన భారీ వర్షాలకు వెద జల్లిన పొలాలు ముంపుకు గురయ్యాయి. మురుగు కాలువల్లో దట్టంగా పట్టిన గుర్రపు డెక్క తూడు వల్ల రైతాంగం ఇబ్బంది పడుతుంది. దీంతో తూడు గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాలను చేపట్టారు. పెడన మండలం ఎస్పీపల్లి పంచాయితీ దిరిశవల్లి గ్రామంలో ఉపాధి పథకం ద్వారా డెక్క తూడు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.

## పెడనలో మలేరియా మాసోత్సవ ర్యాలీ




**పెడన,జూన్ 17 (వార్తాప్రభ) :** స్థానిక భట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నాడు మలేరియా మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ నుంచి గూడూరు రోడ్డు చివరివరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ హిమ పద్మజ మాట్లాడుతూ మలేరియా నివారణకు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## అతిసార వ్యాధి ప్రబలకుండా చర్యలు



**తిరువూరు,జూన్ 17 (వార్తాప్రభ) :** చిన్న పిల్లల్లో సీజనల్ గా వచ్చే అతిసారా వ్యాధి బారిన పడకుండా నివారణ చర్యలపై స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ రేష్మా బేగం మాట్లాడుతూ పిల్లలు అతిసార వ్యాధి బారిన పడకుండా తరచూ సురక్షిత మంచినీరు తాగిస్తూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. చిన్నారులు తల్లిపాలు తాగకపోవడం, వాంతులు, నీళ్ల విరేచనాలతో అనారోగ్యానికి గురైనట్లు గుర్తిస్తే వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలున్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారీ విధానం కూడా తల్లిదండ్రులకు నేర్పించాలని రేష్మా బేగం సిబ్బందికి సూచించారు. అనంతరం అతిసారా వ్యాధి గురించి వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను వైద్యాధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే రవి, హెల్త్ విజిటర్ ఎస్ కె ఆషా బి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎల్ పిఓ రజావుల్ల ను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు



**పెడన,జూన్ 17 (వార్తాప్రభ) :** బదిలీల్లో భాగంగా ఈ ప్రాంతానికి డిఎల్పిఓగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న ఎండి రజావుల్లా ను గూడూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం నాడు ఘనంగా సత్కరించారు. గతంలో ఆయన నియోజకవర్గంలోని బంటుమిల్లి గూడూరు మండలాల్లో ఈఓపిఆర్డిగా పనిచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో జంగారెడ్డిగూడెం నుంచి ఇక్కడకు డిఎల్పిఓగా వచ్చారు. ఆయన కార్యాలయంలో వీరు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు డొక్కు పాండురంగారావు ఎం.వి భాస్కరరావు కె రాజశేఖర్ పుప్పాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు

● 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు ● కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల వెల్లడి



**కాకినాడ, జూన్ 17 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన హామీలో భాగంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వెల్లడించారు. దీనిపై ప్రతిపక్ష పాత్రలేని వైకాపా నేతలు దుష్ప్రచారం చేసి ప్రజల చీత్కారానికి గురవుతున్నారని ఆయన చెప్పారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల విలేకరులతో సమావేశం నిర్వహించి తల్లికి వందనం పథకంతో పాటుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే పథకం అమలు చేశారని 67.27 లక్షల మందికి ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం అంటే అప్పటి సీఎం జగన్ & కోకు ఏమాత్రం తెలియదని వారికి విధ్వంసం, అక్రమం, అన్యాయాలు చేయడం మాత్రమే తెలుసన్నారు. చంద్రబాబు ఏడాదిలోగా రోడ్లు నిర్మించి సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యం పోసారన్నారు. అమరావతిని నాశనం, ప్రజలు కష్టాలు తెలుసుకునే ప్రజా వేదికను కూల్చి ప్రజాగ్రహంనకు గురయ్యారని చెప్పారు. వరుసగా ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తామని నవీన్ చెప్పారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో అగ్రభాగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. అతనికి ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారని నవీన్ కుమార్ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, ఉంగరాల బూరిబాబు, ఎండి జహీరుద్దీన్ జిలానీ, పెంకే శ్రీనివాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి వైద్య ఖర్చులకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆర్థిక చేయూత

● ఎర్రబాలెం గ్రామంలో ప్రమాదంలో గాయపడిన బాలుడికి రూ.20 వేలు అందజేత



**మంగళగిరి,జూన్ 17 (వార్తాప్రభ) :** మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన బాలుడి వైద్య ఖర్చులకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులు ఆర్థిక చేయూతనందించారు. ఎర్రబాలెం ఎస్టీ కాలనీకి చెందిన భువనగిరి జగత్ కళ్యాణ్ (2సం) అనే బాలుడికి ఐరన్ గేటు తగలడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గివింగ్ బ్యాక్ టూ సొసైటీ బాలుడి వైద్య ఖర్చులకు మంగళవారం రూ. 20 వేల ఆర్థిక సహాయం చేసింది. సదరు చెక్కును మంగళగిరి ఎమ్మార్వో కె దినేష్ రాఘవేంద్ర చేతుల మీదుగా తండ్రి భువనగిరి ప్రశాంత్‌కు అందజేశారు. తమ సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి తమ కుమారుడి వైద్య ఖర్చులకు సహాయం అందించినందుకు జగత్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో దినేష్ రాఘవేంద్ర మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీని ప్రారంభించి నిరుపేదల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమైన విషయమన్నారు. గివింగ్ బ్యాక్ టూ సొసైటీ లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతంగా ప్రశంసించారు. భవిష్యత్‌లో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులకు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో 1200 ఓటర్లు మించిన పోలింగ్ బూత్ లు పునర్ వ్యవస్థీకరించాలి

● గన్నవరం టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

● గన్నవరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్య





**హనుమాన్ జంక్షన్, జూన్ 17 (వార్తాప్రభ) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచనలతో ఈరోజు ఉదయం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ. మరియు మండల తహశీల్దారు కె.వి. శివయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఓటర్ల తాజా పరిస్థితి, పోలింగ్ బూత్ ల వివరాలను తెలియ జేశారు. ఈ సందర్భంగా కె.వి. శివయ్య మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో నేటికీ నాలుగు మండలాల్లో 2,79,994 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 89,315 మంది, గన్నవరం మండలంలో 74,678 మంది, బాపులపాడు మండలంలో 72,088 మంది, ఉంగుటూరు మండలంలో 43,913 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికల నాటికి నియోజకవర్గంలో 306 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నియోజక వర్గంలోని మొత్తం 4 మండలాల్లో ప్రస్తుతం వున్న 307 పోలింగ్ స్టేషన్లలో 41 పోలింగ్ బూత్లలో 1200 ఓటర్లు మించి వున్నారని తాజాగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం వీటిని పునర్వ్యవస్థీకరించి రెండు పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని ఈ పోలింగ్ స్టేషన్ లలో గత సాధారణ ఎన్నికల్లో విపరీతమైన రద్దీవలన రాత్రి 8.00 గంటల వరకు పోలింగ్ జరిగిందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అట్లాగే విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో ప్రస్తుతం 886 ఓట్లతో వున్న పోలింగ్ బూత్ 51కి సంబంధించిన ఓటర్లు రైల్వే ట్రాక్ అవతలి వైపున ఎక్కువమంది ఉన్నందున అక్కడే ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాపులపాడు మండలం, సింగన్నగూడెం గ్రామంలో 1,002 మంది ఓటర్లతో ప్రస్తుతం పోలింగ్ స్టేషన్ 184 గ్రామంలోని ఇరుకు గదిలో వున్న మండల పరిషత్ పాఠశాలలో వున్నదని దీనిని గ్రామంలోని ఇదే గ్రామంలో విశాలంగా అందరికీ అందుబాటులో వున్న ప్రభుత్వ కమ్యూనిటీ హాలులోకి మార్చాలని సమావేశం సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాలను గన్నవరం నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుగారికి వ్రాసిన విజ్ఞాపన పత్రాన్ని ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్యకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చిమటా రవివర్మ (జనసేన), తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి.), నాదెండ్ల మోహన్ (బి.జె.పి.), ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు కె. లక్ష్మీనాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు..

● పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం. ● పలు అంశాలపై రైతులకు అవగాహన.





**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 17 (వార్తాప్రభ) :** రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా అందించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఘంటసాల ఎఎంసి చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. మంగళవారం చల్లపల్లి , వక్కలగడ్డ రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే పచ్చిరొట్ట, వారి విత్తనాలను రాయితీపై అందించిందని ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగులో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడం ద్వారా అధిక ఆదాయం ఆర్జించాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె. మురళీకృష్ణ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీలు ,అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఘంటసాల ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ లహరి వరి నారుమడుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. పశు సంవర్ధక శాఖ ఏడిఏ డాక్టర్ ఎం.వెంకటరెడ్డి తమ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. చల్లపల్లి పిఏసిఎస్ సిఈఓ టి.కృష్ణారావు మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు, అమలులో ఉన్న వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ సర్పంచ్ ఉమా ,ఏఎంసీ సూపర్వైజర్ బి.తులసీదాస్ ,విఎఎ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## గుల్మోహార్ పార్క్ లో జూన్ 21 న ఉచిత యోగ శిక్షణ




**హైదరాబాద్,జూన్ 17 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, గుల్మోహార్ పార్క్ లో యోగాను గొప్పగా ఘనంగా పండుగ వాతావరణం లో పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జూన్ 21 న ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు యోగా శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక ప్రజలు తప్పక హాజరై యోగా చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని వారు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని కార్యనిర్వాహకులు నూనె సురేందర్ గురూజీ, గారెల వెంకటేష్ గురూజీ, బిల్డర్ వెంకటేశ్వర్లు, సినీ ప్రొడ్యూసర్ రాజేందర్ ప్రసాద్, సాయినాథ్. తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు గుల్మోహార్ పార్క్ కాలనీ అధ్యక్షులు ఖాశీం , ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు లు పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యం కాపాడుకోవాలని గుల్మోహార్ పార్క్ లో ప్రతిరోజు 6:00 నుండి 7:30 వరకు ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ప్రోత్సహించడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు.

## పొలం పిలుస్తోంది - ఖరీఫ్



**తిరువూరు,జూన్ 17 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం మండలంలోని అక్కపాలెం, మునుకుల్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కపాలెం గ్రామంలో సర్పంచ్ రవి కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు జీ కెనడీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా 80% సబ్సిడీపై కిసాన్ డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు 5 మంది గ్రూపుగా ఏర్పడి డ్రోన్ తీసుకోవచ్చని తెలియచేశారు. జాతీయ ఆహార మరియు పోషక భద్రతా మిషన్ పథకం(నేషనల్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సెక్యూరిటీ మిషన్ - NFS-NM) ద్వారా నూతన వంగడాల యొక్క విత్తన లభ్యత కొరకు MTU 1224 ఫౌండేషన్ వరి విత్తనాలను 50% సబ్సిడీపై రైతులకు ఇవ్వడం జరిగిందని, రైతులు స్వంతంగా తమ విత్తనాలను తాము పండించుకుని తోటి రైతులకు కూడా నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడం ఈ పథకం ఉద్దేశ్యమని తెలియచేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. అభిలాష్ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా సబ్సిడీపై ఉన్న గడ్డి విత్తనాలు, పశువులకు వేసే టీకాలు, క్యాటిల్ షెడ్ పథకాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ విభాగం లక్ష్మీపురం యూనిట్ ఇంచార్జి యం. సతీష్ బీజామృతం తయారీ ఉపయోగాలు తెలియచేశారు. బీజామృతం ను రైతులకు ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.పద్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు యం. శ్వేత , AHA వెంకటేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు, జూన్ 17 (వార్తాప్రభ) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు కు చెందిన ప్రముఖులు, యాదవ, బీసీ, వివిధ సేవా సంస్థల నాయకులు డాక్టర్ బండి శ్యాంసుందర్ రావును (మయూరి శ్యామ్ యాదవ్ ) ను నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ రాష్ట్ర నేతలు రాయి రమణయ్య , డాక్టరు గుండాల సురేంద్ర , రజిని, పద్మమ్మ మరియు బి సి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం వైసీపీ కార్యకర్త రిసెప్షన్ వేడుకలో వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూన్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గౌరవంపాలెం గ్రామంలో ముస్లిం సామాజిక వర్గ వైసీపీ కార్యకర్త చాంద్ భాషా కుమారుని నికా రిసెప్షన్ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ హాజరయ్యారు. వీరితోపాటు తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గా రావు మండలంలోని వైసీపీ పెద్దలు హాజరై తమ ఆశీస్సులు అందించారు.

# అనాధ ఆశ్రమ సంరక్షణలో ఉన్న బాలిక అదృశ్యం



శేరిలింగంపల్లి,జూన్ 17 (వార్తాప్రభ):ఓ అనాథాశ్రమం సంరక్షణలో ఉన్న ఓ బాలిక అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లింగంపల్లి రైల్వే పోలీసులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) అధికారులు జూన్ 13వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు ఆయేషా (7) అనే బాలికను మియాపూర్‌లో ఉన్న వివేకానంద సేవా సంఘం వృద్ధ,అనాథాశ్రమం లో చేర్పించారు.కాగా ఆ బాలిక జూన్ 15వ తేదీన సాయంత్రం 4.30 గంటల సమయం నుంచి కనిపించడం లేదని ఆశ్రమ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఎవరికైనా ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాలని సూచించారు.

# చెరువుల సుందరీకరణ పేరుతో డ్రైనేజీ లోని నీటిని కాలనీలోకి విడుదల చేయడం దారుణం.

*తక్షణమే చర్యలు తీసుకోకపోతే జోనల్ కార్యాలయం ముట్టడిస్తాం*

*బిజెపి నేత రవికుమార్ యాదవ్ హెచ్చరిక*





శేరిలింగంపల్లి,జూన్ 17 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడం వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు విజ్ఞప్తి చేయగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,బీజేపీ నాయకులు,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్,వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ,వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది,లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు,సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్,మాణిక్ రావు,గుండె గణేష్ ముదిరాజ్,విజయేందర్,శ్రీనివాస్, శివరాజ్,శివారెడ్డి ,రాము,పాపయ్య, మొదలవారు పాల్గొన్నారు.

# కె సి ఆర్ ని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజ్ గిరి జూన్ 17 (వార్తాప్రభ): ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవల్లి లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కెసిఆర్ ఎమ్మెల్యేని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉన్నత స్థానాలు అవరోధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, మురుగేష్, మాజీ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్,పాండు యాదవ్, లడ్డు నరేందర్ రెడ్డి, వంగ రాజేశ్వర్ రెడ్డి,డోలి రమేష్, ఉస్మాన్, ఉపేందర్, హేమంత్ పటేల్, వంశీ, రాజశేఖర్, అరుణ్ రావు, జెకె సాయి గౌడ్,నర్సింగ్ రావు, నిఖిల్ రెడ్డి మర్రి శ్రీను బాచి ,బాబు, వెంకటేష్ కృష్ణ,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని కలిసిన గంప వేణుగోపాల్

కామారెడ్డి, జూన్ 17 (వార్తాప్రభ):ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ స్టేట్ కో ఆర్డినేటర్ గంప వేణుగోపాల్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత రాష్ట్ర మరియు దేశ రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చు

**పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





శేరిలింగంపల్లి,జూన్ 17 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పారిశుధ్యం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు,సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు.మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం,మరమ్మతులు చేయడం,అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు.దోమల నివారణకు మందులు చల్లడం,నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ,పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం ,ప్రజారోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు యాదా గౌడ్,నర్సింహ గౌడ్,పురం విష్ణువర్ధన్ రెడ్డి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,రాజ్ కుమార్,శ్రీకాంత్,ఎస్.ఆర్.పీ బాలరాజ్,నర్సింహా,మల్లేష్ యాదవ్,పెంటయ్య,సాయి, షైబాజ్,పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

● సాయి నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు ● ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్









మల్కాజ్ గిరి :జూన్ 17 (వార్తాప్రభ) మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి నగర్ చౌరస్తాలో వేడుకగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన కేకును కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ తో కలిసి కట్ చేశారు. అనంతరం బాలసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు పేదల పక్షపాతి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు నిండా నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ కు బీఆర్ఎస్ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్, జిఏసి వెంకన్న, బైరు అనిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహించండి.

**అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశం**



శేరిలింగంపల్లి,జూన్ 17 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పెట్ డివిజన్ లో గల మంజీర రోడ్డు,మదీనగూడా ఈర్ల చెరువు ను డిసి మోహన్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ ఎస్సీ శంకర్ నాయక్,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తో కలిసి మంజీర రోడ్డులో పర్యటించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్,ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు.కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహ న ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని అని నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,డివిజన్ అధ్యక్షురాలు రేణుక,రమణమూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,రవి కుమార్,కరుణాకర్ గౌడ్,సంగారెడ్డి,పద్మ రావు,కనకారెడ్డి,కృష్ణ, శరత్,ప్రశాంత్,వినయ్ ,కార్తిక్ గౌడ్,ఆంజనేయులు,బంగారు బాబు,ఆంజనేయులు,సాయి యాదవ్,మల్లేష్,దయాకర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,లక్ష్మణ్,నర్సింగ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి.

**శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,జూన్ 17 (వార్తాప్రభ):ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా కి చెందిన కట్ట ప్రసాద్ రావు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.40,000/- నలభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని,ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరు ద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండ గా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,పోతుల రాజేందర్,పురెంధర్ రెడ్డి, చాట్ల రవి,సత్యనారాయణ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# ఘనంగా కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి,జూన్ 17(వార్తాప్రభ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మంగళవారం గాజులరామారం బాలాజీ లేఔట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో దేశాల్,సంజీవరావు, బాష్పాక యాదగిరి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలలకు సహకరించండి

**డీఈఓ కు ట్రస్మా వినతి**



కూకట్ పల్లి,జూన్ 17(వార్తాప్రభ):బడ్జెట్ స్కూళ్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల యాజమాన్యాలకు సహకరించాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని ట్రస్మా నేతలు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఈఓ విజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రస్మా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబులు ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బడ్జెట్ పాఠశాలను ఇబ్బందులు పెట్టే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్బడి ముబ్బడిగా పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# "మావురాల ఎల్లమ్మ" దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ జూన్ 17 (వార్తాప్రభ) : సుభాష్ నగర్ జీడిమెట్ల డిపో వద్ద గల శ్రీశ్రీశ్రీ మావురాల ఎల్లమ్మ దేవాలయంలో శివ హనుమాన్ స్యాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, మావురాల ఎల్లమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్...



బెల్లంపల్లి జూన్ 17 (వార్తాప్రభ) ౹బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్2కోట్లతో గాంధీ విగ్రహం చౌరస్తా నుండి పోచమ్మ టెంపుల్ వరకు, కోటి రూపాయలతో కన్నాల బస్తిలో, కోట్ల రూపాయలతో మున్సిపల్ కార్యాలయం నుండి ఏఎంసి చౌరస్తా వరకు రెండు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు.పట్టణ అభివృద్ధి లో భాగంగా సుమారు ఐదు కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు..ఈసందర్బంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు..

# ఎడిటోరియల్

## అంబటి...కొత్త డ్యూటీ !

ఆయన సీనియర్ మోస్ట్ లీడర్. రాజకీయంగా చూస్తే మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది 1989లోనే తొలిసారి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఆయనే మాజీ మంత్రి అంబటి రాంబాబు. ఆయనకు వైఎస్సార్ ఫ్యామిలీ అంటే ఇష్టం. ఆ కుటుంబానికే కట్టుబడిపోయారు. పార్టీ అధికారంలో ఉన్నా ఓడినా అంబటి రాంబాబు వాయిస్ లో మార్పు ఉండదు, సౌండ్ లో తేడా అంతకంటే ఉండదు.ఆయన దాదాపుగా ప్రతీ రోజూ మీడియా ముందుకు వచ్చి తమ పార్టీని కాసుకుంటూనే ఉంటారు. అధికార కూటమిని బాగా వేసుకుంటూనే ఉంటారు. ఇదిలా ఉంటే అంబటికి కొత్త డ్యూటీ అని ఇపుడు సోషల్ మీడియాలో కామెంట్స్ వస్తున్నాయి. ఇంతకీ ఆ డ్యూటీ ఏమిటి అంటే వైసీపీ తరఫున కానీ వైసీపీ సానుభూతిపరులుగా ఉంటూ కానీ వివిధ కేసులలో జైలుకు వెళ్ళిన వారు బెయిల్ మీద బయటకు వచ్చినపుడు తొలి స్వాగతం పలికే డ్యూటీ ఆయనదే అంటున్నారు.అంబటి వారిని వెల్కం చెబుతూ వారిని మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకుంటూ ఎంతో నైతిక ధైర్యం కల్పిస్తున్నారు అని వైసీపీ నేతలు అంటున్నారు. ఆ మధ్య వైసీపీ నాయకుడు పోసాని క్రిష్ణ మురళి జైలులో చాలా కాలం గడిపి గుంటూరు నుంచే బెయిల్ తెచ్చుకుని బయటకు వచ్చినపుడు అంబటి ఆయనకు ఎదురెళ్ళి స్వాగతం పలికారు.ఇపుడు ప్రముఖ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలైన సందర్భంగా కూడా అంబటి గుంటూరు జైలుకు వెళ్ళి మరీ ఆయనకు స్వాగతం పలికి ఆయనను వెంటబెట్టుకుని బయటకు వచ్చారు. ఈ ఇద్దరే కాదు చాలా మంది నేతలకు ఆయన ధైర్యంగా ఉంటున్నారు. పరామర్శిస్తున్నారు పలకరిస్తున్నారు. వారి విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మీద మీడియా ముఖంగా పెద్ద గొంతు వేసుకుని మరీ విమర్శలు చేస్తున్నారు.ఆ మధ్యన ఆయన ఒక కేసు విషయంలో తానే వకాల్తా పుచ్చుకుని వాదించారు అని ప్రచారంలో ఉంది. న్యాయశాస్త్రం చదివిన అంబటి న్యాయవాదిగా కూడా పనిచేసారు ఇలా అంబటి వైసీపీకి జగని కి వెన్ను దన్నుగా ఉండడమే కాదు పార్టీ నేతలకు కూడా బాసటగా ఉంటూ జైలు ఓదార్పులు చేస్తున్నారు అని అంటున్నారు. దాంతో అంబటి రాంబాబు లాంటి వారు చాలు కదా అన్న చర్చ కూడా ఉందిఅయితే అంబటి డ్యూటీ కేవలం ఈ ఏడాదితో అయిపోయేది కాదని మరో నాలుగేళ్ళ పాటు ఇలాగే చేయాలేమో అన్న కామెంట్స్ సెటైర్లు పడుతున్నాయి. ఎందుకంటే జైలుకు వెళ్ళిన వారు బెయిల్ మీద బయటకు వస్తూంటే బయట ఉన్న వారు జైలుకు వెళ్తున్నారు. మరి ఈ రాకపోకలు ఇప్పట్లో ఆగేవి కావని అంటున్నారు. సో అంబటి వారి కొత్త డ్యూటీ అలా కొనసాగాల్సిందేనా అంటే ఏపీ రాజకీయాలు చూస్తే అదే నిజం అంటున్నారుట.

## నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు

**శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**వత్సవాయి జూన్ 17 (వార్తప్రభ)**మండలం, లింగాల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ వారు ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ మెగా ప్లానిటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని మొక్కలు పంపిణీ చేస్తున్న వాహనాలు (ట్రాక్టర్లకు) జండా ఊపి ప్రారంభించిన అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చు అని అన్నారు, వత్సవాయి ప్రాంతంలో 90 శాతం భూసారం కోల్పోయిందని ముందుగా పచ్చి రొట్టె విధానం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహనరావు మరియు హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**ఏలూరు, జూన్ 17 (వార్తప్రభ)** మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ప్రత్యేకంగా శక్తి టీంను ఏర్పాటు చేసిందని ,శక్తి టీం ఇన్చార్జి సీఐ సుబ్బారావు అన్నారు .ఏలూరు లోని సత్రంపాడు ప్రాంతంలో ఉన్న సాయి శ్రీ పారామెడికల్ కళాశాలలో మంగళవారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కలం సందేశం



మిత్రుల,సజ్జనుల విలువ
దూరమైతే తెలియునోయ్!
తనువుపై ఉంటే వలువ
తెచ్చిపెట్టు గౌరవమోయ్!
పొరుగువారితో గొడవ
బంధాలను చెరుపునోయ్!
నీటిపై ఉండు పడవ
ఉపకారం చేయునోయ్!
పెదవులపై చిరునవ్వులు
చెదరనీయ కూడదోయ్!
బ్రతుకున నైతిక విలువలు
అడుగంటి పోకూడదోయ్!
కన్నవారు,ఉన్న ఊరు
బహు గొప్ప చూడంగా
ఏమాత్రం మరవరాదు
చూడాలోయ్! మిన్నగా

**గద్వాల సోమన్న,**
9866414580

# నేడే కృష్ణాజిల్లా సహకార కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం.

***బండి రామకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు.***



**మచిలీపట్నం జూన్ 17 (వార్తాప్రభ)** మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జిగా పార్టీ బాధ్యతలనుసమర్థవంతంగా నిర్వహించి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కృష్ణాజిల్లా సహకార కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా బండి రామకృష్ణకు జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డంరాజు మాట్లాడుతూ (బుధవారం సాయంత్రం సత్యా కన్వెన్షన్) నందు పదవి బాధ్యత స్వీకార అభినందన సభ ఏర్పాటు చేసామని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు మూడు స్తంభాల సెంటర్ బైపాస్ రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి చిట్టి పాలెం రోడ్డులోని సత్య కన్వెన్షన్ హాల్ నందు అభినందన సభ కు హాజరవుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ వివిధ శాఖల మంత్రివర్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, జిల్లా సహకార సంఘ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు,సర్పంచులు, కార్పొరేటర్లు, వివిధ హోదాల ఉన్న ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు.

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

**భర్త ,బావ ,అత్త పై కేసు నమోదు**



**మచిలీపట్నం జూన్ 17 (వార్తాప్రభ)**మచిలీపట్నం మండలం పోతే పల్లి గ్రామంలో వడ్లమూడి లక్ష్మి (19) రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోతేపల్లి గ్రామ ప్రాంతం ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. వివాహం జరిగి సంవత్సరం కూడా నిండకుండా వివాహిత అనంత లోకాలకు చేరుకుంది. ఇటీవల కాలం లో భర్త ,బావ, అత్త వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం పోతేపల్లి గ్రామానికి చెందిన వడ్లమూడి లక్ష్మి, సతీష్ కు సంవత్సర క్రితం వివాహం జరిగింది. మృతురాలికి తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో ఇటీవల భర్త ,భావ, అత్త వేధింపులు ఎక్కువయ్యాయి. తరచూ అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు అని తన బాధను అన్న, అక్కలతో చెప్పుకుంది. ఇటీవల అదరపు కట్నం కోసం అత్తవారి ఇంటి వేధింపులు తట్టుకోలేక, కట్నం ఇవ్వలేక లక్ష్మి సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటిలో ఉన్న ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. లక్ష్మి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు. వివాహం చేసుకొని భర్త ,పిల్లలతో హాయిగా ఉంటుందని అనుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు చిన్న వయసులోనే లక్ష్మి మృతి చెందడంతో శోకసముద్రంలో మునిగారు. ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో మచిలీపట్నం రూరల్ ఎస్సై నాగరాజు భర్త, బావ, అత్త పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు, పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అప్పగించారు.

# కొత్తపేట టి బి విభాగం లో ప్రధాన మంత్రి టి బి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం

● ముందస్తు జాగ్రత్తలు వల్ల టి బి రాకుండా చేసుకోవచ్చు ● షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివ ప్రసాద్ ● సై టీ బి ఇంజక్షన్ లాంఛనంగా లాంఛింగ్





**విజయవాడ పశ్చిమ జూన్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట లోని షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి లో మంగళవారం ప్రధాన మంత్రి టీ బి ముక్తి అభియాన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివ ప్రసాదు మాట్లాడుతూ...టి బి వ్యాధి నిర్ధారించిన పరీక్షలు ముందుగానే చేసుకొని ముందుకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తద్వారా టి బి వ్యాప్తి నియంత్రణ చెయ్యవచ్చన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సై టి బి ఇంజక్షన్ చేసే కార్యక్రమం టి బి విభాగంలో మొట్ట మొదటిసారిగా డాక్టర్ శివ ప్రసాద్ చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సై టీ బి అనే ప్రోగ్రాంలో ఈ ఇంజక్షన్ తొలిత టి బి విభాగం సిబ్బంది కే చేశారు. టి బి బాధిత కుటుంబ సభ్యులకు, అలాగే మధుమేహం వ్యాధితో బాధపడుతున్న వారికి ఈ ఇంజక్షన్ చేసి టి బి వ్యాధి నిర్ధారణ చేపట్టే ఈ ప్రక్రియ లో సూపరిండెంట్ డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజలకు టిబి వ్యాధి రాకుండా ముందే పరీక్ష చేసుకొని సకాలంలో ప్రివెంటివ్ చికిత్స చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.అలాగే ముందు జాగ్రత్తలు తీసుకొంటే టీబి వ్యాధి రాకుండా అరికట్టవచ్చును అని చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం

**ప్రైవేటు పాఠశాల ఉద్యోగుల నుండి వృత్తి పన్ను వసూలు**



**మచిలీపట్నం జూన్ 17 (వార్తాప్రభ)** జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు యాజమాన్య కార్యాలయాలు విద్యాసంస్థల్లో తప్పనిసరిగా వస్తు సేవలు నన్ను (జీఎస్టీ) వృత్తి పన్ను కచ్చితంగా వసూలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఐ.హేమతో కలిసి జిల్లా అధికారులతో వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను వసూలు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్య శాఖ వసూలు చేసే రెవెన్యూ ద్వారానే పౌరులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవడంతోపాటు ఉద్యోగులకు ప్రతినెలా జీతం వస్తుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు సరిగా వసూలు కాక రావాల్సిన ఆదాయం తగ్గిపోతోందని, అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను సక్రమంగా వసూలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అత్యంత ప్రాధాన్యత నిచ్చి తరచూ వాణిజ్య పనుల శాఖ అధికారులతో పన్నుల వసూలు పటిష్టంగా అమలు జరిగేలా సమీక్షిస్తున్నారన్నారు. వస్తు సేవల పన్ను( జీఎస్టీ )ఎగవేతదారుల జాబితాను వాణిజ్య పనుల శాఖ అధికారులు అందిస్తారని, ఆ జాబితా మేరకు జిల్లా వ్యాప్తంగా తహసీల్దారులు వారి పరిధిలో రెవెన్యూ వసూలు చట్టం(రెవెన్యూ రికవరీ ఆర్ యాక్ట్) ప్రకారం వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని బ్యాంకులకు పన్ను ఎగవేతదారుల జాబితాను అందిస్తామని వారు కూడా వారి బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు.జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశంలో కూడా ఈ విషయం చర్చకు తీసుకురావలన్నారు. జిల్లాలో 177 ప్రభుత్వ శాఖలు ఉండగా కేవలం 84 శాఖలు మాత్రమే జిఎస్టి టిడిఎస్ ఫైలింగ్ జరుగుతుందని మిగిలిన 93 శాఖల్లో కూడా టిడిఎఫ్ ఫైలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల నుండి కూడా ప్రతి నెల వృత్తి పన్ను వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరిశ్రమల యూనిట్లలో పనిచేసే ఉద్యోగుల వివరాలను జిఎం డిఐసి వాణిజ్య పన్నుల శాఖకు పంపాలన్నారు. తద్వారా ఆ ఉద్యోగులందరి నుండి వృత్తి పన్ను వసూలు అయ్యేందుకు కృషి చేయాలన్నారు.అన్ని మున్సిపాలిటీల పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది నుండి కూడా వృత్తి పన్ను వసూలు చేయాలన్నారు.వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో అన్ని విధాల చేయూతనందించి సంబంధిత పన్నులు సక్రమంగా వసూలు అయ్యేలా అధికారులందరూ చొరవ చూపాలన్నారు. ఇసుక, చిప్స్ వంటి గనులు భూగర్భ వనరులను అక్రమంగా రవాణా కాకుండా నిరోధించాలని తప్పనిసరిగా వాటిపై జిఎస్టి వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇనుము, సిమెంటు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుండి తప్పనిసరిగా జిఎస్టి వసూలు అయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు జిల్లా పరిషత్ సీఈవో నిరంతరము కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్నారని, వారు టీడీఎస్ తగ్గింపులు చేస్తున్నారా లేదా ఇకపై తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు.చాలామంది పంచాయతీ కార్యదర్శులు టిడిఎస్ తగ్గించుకోకుండా చెల్లింపులు చేస్తున్నారన్నారు.ఇకపై ప్రతి పంచాయతీ కార్యదర్శి ఇకపై ప్రతినెల 10వ తేదీ లోగా జిఎస్టి టిడిఎస్ ఫైలింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఇందుకోసం వాణిజ్య పనుల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏసిటీవో వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ.రమణ రావు, డి టి ఓ జి.మనీషా, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి ఎస్. వెంకట్రావు, ఎల్డీఎం సి.రవీంద్ర రెడ్డి, జిల్లా రిజిస్ట్రారు ఎంఎస్ గోపాలకృష్ణమూర్తి, ఆర్డీవో కే స్వాతి, ఆర్డబ్ల్యూఎస్. ఆర్ అండ్ బి ఈ ఈలు నటరాజు,లోకేష్, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, మచిలీపట్నం మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, డిసిహెచ్ఎస్. డాక్టర్ ఏవి శేషు కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుందిలో నారుమడులపై అవగాహన





**చేజర్ల జూన్ 17 (వార్తాప్రభ)** మండలంలో చేజర్ల మడపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.ఎస్ హిమబిందు మాట్లాడుతూ వరి నారుమడు లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు.అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులు పిల్లి పెసర జనుము జీలుగా విత్తనా లను రైతుల సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ అర్హత పొందిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో విఎఎ లు వి హెచ్ఎలు ల ద్వారా తప్పనిసరిగా ఈ కేవైసీ రెండు రోజులో చేయించుకోవా ల్సిందిగా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రావి లక్ష్మి నరసారెడ్డి ఏఈఓఎస్ ఎల్.సుజాత డివి సుబ్బారావు ఎస్ మమత టి.మమత వెటర్నరీ అసిస్టెంట్ మల్లికార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలి

**జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, జూన్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీని అందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలని సూచించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ లు కరిమికొండా శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాస్ లను తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందజేయాలని, ఇది ప్రజల తమకు అందించిన విజయమని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ పనిచేయాలని సూచించారు.

## యోగ తో విద్యార్థులకు జ్ఞాపక శక్తి , ఏకాగ్రత వృద్ధి.



**మచిలీపట్నం జూన్ 17 (వార్తాప్రభ)**బాలికలు ప్రతిరోజూ యోగ సాధన చేయడం వలన ఆరోగ్యం తో పాటు ఏకగ్రత్త పెరుగుతుంది అని కృష్ణా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఎం. శ్రావణి అన్నారు. ఈ నెల 21 వ తేదీ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె రాంజీ ఆదేశాలు మేరకు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉదయం యోగ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. యోగ సాధన వలన ముఖ్యం గా విద్యార్థులు చదువుపై ఏకగ్రత్త, జ్ఞాపకసక్తి వృద్ధి చెందడం కాకుండా ఋతుక్రమాల సమస్య లు ఉత్పన్నం కావు అని శ్రావణి అన్నారు. యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ పి గోపి విద్యార్థుల కు వివిధ రకాల యోగ ఆసనాలు నేర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ పి లక్ష్మి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరిబాబు అధ్యాపకులు మున్వర్, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు నాయకులకు పయ్యావుల రాము సన్మానం



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడలో జరిగిన రాయల్ క్లబ్ కాపు సమావేశంలో ఇబ్రహీంపట్నం బిజెపి నాయకులు పయ్యావుల రాము సమావేశంలో పాల్గొన్న కాపు ప్రముఖులు ఏపీ ఎస్ ఎం ఇ చైర్మన్ టి. శివశంకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు లను సత్కరించారు పయ్యావుల రాము. శాలువా మరియు కొండపల్లి బొమ్మ తో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాపు సామాజిక వర్గం రాణించాలని, ప్రత్యేక గుర్తింపు సాధించాలని, ముఖ్యంగా కాపు సామాజిక వర్గంలో వెనుకబడిన విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్




**మచిలీపట్నం జూన్ 17 (వార్తాప్రభ)**జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పురోగతి సంతృప్తి స్థాయిలో లేదని, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. గత 15 రోజుల కిందట గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి అధికారులకు లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ చాలా మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదన్నారు. వచ్చే జూలై మాసం మొదటి వారంలో మరల సమీక్షిస్తామని, ఆ లోపుగా వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను ముందుకు తీసుకువెళ్లి పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో గోడల(లింటల్) స్థాయిలో( ఎల్ ఎల్ )8,079 ఇళ్లు, పైకప్పు స్థాయిలో (ఆర్ ఎల్) 2,109 ఇళ్లు, రూఫ్ కాస్టింగ్ (ఆర్ సి) స్థాయిలో 446 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. గుడివాడ, గూడూరు, నందివాడ, పెదపారుపూడి, కోడూరు, పామర్రు, ఉయ్యూరు అర్బన్, మొవ్వ, చల్లపల్లి, అవనిగడ్డ మండలాలు పురోగతిలో చాలా వెనుకబడ్డాయని, మండల ప్రత్యేక అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతిలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకట్రావు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డీఎస్ఓ వి పార్వతి, ఆర్ఐవో సాల్మన్ రాజు, పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ముదినేపల్లి వైసీపీ ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం,చంద్రబాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ.



**ముదినేపల్లి జూన్ 17 (వార్తా ప్రభ)** జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం.చంద్రబాబు 5 కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు. పుస్తకాన్ని ఏలూరు జిల్లా అధ్యక్షులు కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు. ముదినేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణు వర్ధిన్,జిల్లా అధికార ప్రతినిధి మొట్రూ ఏసుబాబు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు,నాయకులు,, బేతపూడి వెంకటరమణ, ఈడే వెంకటేశ్వరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, మాజీ AMC వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పల్లి శ్రీధర్, గంధపూడి చిన్ని ముదినేపల్లి MPTC 1.జంపాన కోటయ్య, రామన నాగరాజు, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్, కొల్లి నాని,సాక్షి సాయిబాబు, గంది రామారావు,శీలం నరసింహ,వీనిగల్ల ఫణి,భరత్, బొడ్డు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన




**జగ్గయ్యపేట జూన్ 17 (వార్తప్రభ)**బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది జెట్టి ప్రణీత్ కుమార్ పై దుండగులు అత్యంత కిరాతకంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం అమలును విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, ఈ.వి. జగన్నాధరావు, వై. ధనుంజయుడు, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎం. కృష్ణయ్య, జి. శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగేశ్వరావు, గంటా కృష్ణంరాజు, ఎం.ఆంజనేయులు, అంకమ్మ రాజు,పూల నాగరాజు, ఆలేటి కిషోర్, భిక్షమయ్య,దేశింగ్ రాజు, రాజశేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి.



**విజయవాడ.: జూన్ 17 (వార్తాప్రభ)**ఈ నెల 22న గుంటూరు లో ఐదు దశాబ్దాల ఉద్యమ ప్రస్థాన రాష్ట్ర సదస్సు నిత్వహిస్తున్నట్టు పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ఏపీ కన్వీనర్ ఆర్. భరద్వాజ్ తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భరద్వాజ్ మాట్లాడుతూ వివిధ ప్రజా సంఘాల నాయకులు విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్ర విప్లవోద్యమ నిర్మాణం లో విప్లవ విద్యార్థులు నిర్వహించిన చారిత్రా త్మక పాత్ర గుర్తుచేసు కున్నారు. 1974 లో ఆవిర్భవించిన రాడికల్ విద్యార్థి సంఘం కళాశాల లలో విద్యార్థిను లపై జరుగుతూన్న వేధింపు లను ఎదిరించి నిలిచిన ఘటనలను విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ గుర్తు చేశారు. అలాగే కులం పేరుతో మతం పేరుతో దళిత మైనారిటీ విద్యార్థులపై జరిగిన అణచివేతను ప్రతిఘటించి వారిలో ఆత్మ విశ్వాసం కలిగిం చిన చరిత్ర రాడికల్ విద్యార్థి సంఘానికి ఉన్నది అని వివరించారు అరసవిల్లి కృష్ణ విద్యార్థు లు గ్రామాలకు తరలాలి అనే కార్యక్రమం చేబట్టిన ఘనత రాడికల్ విద్యార్థి సంఘందే అన్నారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు న్యాయవాది నున్న అరవింద్. గ్రామాల్లో ఆర్థిక సంబంధాలు పేద దళిత బడుగు జీవులను భూస్వామ్యం అణచి వేస్తున్న తీరును అధ్యయ నం చేసి ప్రపంచం ముందు ఉంచడంలో రాడికల్ విద్యార్థుల పాత్ర గుర్తుంచుకోవలసి ఉన్నది అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచీ దోపిడీ అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం విప్లవోద్య మ బాట పట్టిన విద్యార్థు లను ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్యలు చేయడం ఖండించి తీరాల్సిన విషయంగా సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయ పడ్డారు. కేంద్ర బలగాలు ఇటీవల అబూజ్ మాడ్ అటవీ ప్రాంతంలో హత్య చేసిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబళ్ల కేశవరావుతో పాటు బిజాపూర్ అడవి ప్రాంతం లో హత్యకు గురైన తెంటు లక్ష్మి వెంకట నరసింహా చలం ల స్మృతి లో గుంటూరు సదస్సు నిర్వహిస్తున్నామని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక నాయకులు భరద్వాజ్ తెలిపారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొనే సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ.సీ అందజేసిన ఆరోగ్యశ్రీ ఈ.ఓ కే పావని

**పీ.వీ.ఆర్ హాస్పిటల్ చైర్మన్ పీ. వీ. ఆర్ చౌదరి**
**ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూన్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ.( లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను మంగళవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ ఈ.ఓ డాక్టర్ కే పావని, పి.వి.ఆర్ హాస్పటల్స్ చైర్మన్ పీ.వి.ఆర్ చౌదరి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 35 వ డివిజన్ పప్పుల మిల్లు సెంటర్ ప్రాంతానికి చెందిన గంటా విజయ్(37) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 4 లక్షల 70 వేల ఎల్.ఓ. సీ ను బాధితుడి భార్య అనూష కు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి భార్య అనూష కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ఏపీ ఆర్యవైశ్య మహా సభ మాజీ అధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు,35 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ సీ హనుమంతరావు,ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య , బొల్లేపల్లి కోటేశ్వరరావు, రుద్రపాటి వెంకటేష్, ముదిగొండ శివ, భావిశెట్టి శ్రీనివాస్ , బ్రహ్మారెడ్డీ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకంగా తల్లికి వందనం

- యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం
- ఇనాం భూముల సమస్య త్వరలో పరిష్కారం
- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 17 (వార్తప్రభ)**తల్లికి వందనం సంక్షేమ పథకాన్ని చారిత్రాత్మకంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మేలు రకం సన్నబియ్యంతో తయారుచేసిన భోజనాన్ని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బలవర్ధమైన పౌష్టికాహారం, చికెన్, గ్రుడ్డు, ప్రోటీన్లతో కలిపిన మంచి ఆహారాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఈనెల 21 నిర్వహించే యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం** ఈనెల 21వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకుని విజయవంతం చేద్దామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితితో లో మాట్లాడి ఈ నెల 21న ప్రపంచవ్యాప్తంగా యోగా డేను అన్ని దేశాలలో నిర్వహించేలా చేశారన్నారు. 21 తారీకు వైజాగ్ లో 5 లక్షల మందితో చారిత్రాత్మకంగా యోగ డే ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగా దినోత్సవం రికార్డు నెలకొల్పే విధంగా వైజాగ్ లో నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ద్వారా సకల మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ పరంగా చేస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట లో జరిగే యోగా డే వివరాలను వివరించారు. 27 తారీకు మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే యోగా దినోత్సవం లో పాల్గొనాలన్నారు. యోగాతో మానసిక ప్రశాంతత ఆరోగ్య కరమైన ఆనందకరమైన జీవన విధానం కొనసాగించవచ్చునని పేర్కొన్నారు.

**ఇనాం భూముల సమస్య త్వరలో పరిష్కారం అవుతుంది** ఎండోమెంట్ భూముల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు.



జగ్గయ్యపేట నియోజకవర్గంలో 1000 ఎకరాలు, రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఎకరాలలో ఎండోమెంట్ భూములు సంబంధించి రిజిస్ట్రేషన్ నిలిచిపోయాయని అన్నారు. గతంలో 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల సమస్య పరిష్కారానికి ఆనాడు ముందుకు రావడం జరిగిందని వివరించారు. అనంతరం గత ప్రభుత్వం ఎండోమెంట్ భూముల విషయంలో సరైన విధంగా స్పందించలేదన్నారు. ప్రస్తుతం ఎండోమెంట్ భూముల కు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవటం వలన ప్రభుత్వానికి కూడా కోట్ల రూపాయల్లో ఆదాయం లేకుండా పోయింది అదే విధంగా ఎండోమెంట్ భూ నివాసితులు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి పిల్లల యొక్క విద్యకు కానీ వైద్యానికి కానీ వివాహాలు చేయటానికి ట్రాన్సాక్షన్స్ నిలిచిపోవడం వలన ఇబ్బందులకు గురవటమే కాకుండా ప్రభుత్వ ఆదాయాన్ని కూడా నష్టం జరుగుతుంది అని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,షేక్ ఖాసిం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లెల కొండయ్య, ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు, వత్సవాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టూరి రమేష్, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

**ప్రైవేటు స్కూల్స్ కి మక్కువ చూపిస్తున్న తల్లిదండ్రులు**



**జగ్గయ్యపేట జూన్ 17 (వార్తప్రభ)**పట్టణంలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గు ముఖం పడుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జివిజె జిల్లా పరిషత్ హైస్కూల్ ను ప్రభుత్వం మోడల్ స్కూల్ గా గుర్తించింది. విద్యార్థులు ఒక్కటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకునే అవకాశంతో పాటు 1200 మంది విద్యార్థులకు చదువు కోవడానికి గల విశాలమైన తరగతి గదులు సైతం ఉన్నాయని తెలుస్తోంది. ఈ పాఠశాలలో గత సంవత్సరం నుండి చదువుతున్న పాత విద్యార్థుల సంఖ్య సుమారు 620 మంది ఉండగా, ప్రస్తుతం స్కూల్స్ లో అడ్మిషన్లు ప్రారంభం అయినప్పటి నుండి 30 మంది లోపు కొత్త విద్యార్థులు జాయిన్ అయినట్లు సమాచారం. కొత్త విద్యార్థులను జాయిన్ చేసుకొనుటకు ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల బడి బాట కోసం వారి ఇంటి వద్దకు వెళ్ళి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను జాయిన్ చేయాలని కోరటం జరిగింది. వీరే కాకుండా జగ్గయ్యపేట లో ఉన్న కార్పొరేట్,ప్రైవేటు స్కూల్స్ ప్రైవేటు టీచర్లు సైతం విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడటం జరిగింది. అయినప్పటికి పేరు కలిగిన కార్పొరేట్,ప్రైవేటు స్కూల్స్ లో తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పించడానికి ఎక్కువ మక్కువ చూపుతున్నారే తప్పా, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి మాత్రం వెనుకడుగు వేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనితో పాటు తల్లికి వందనం నగదు సైతం తల్లి అక్కౌంట్లో ఈ సమయంలో పడటం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు స్కూల్స్ వైపు చూడటానికి అవకాశాలు లేకపోలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదోక కారణం అయితే హాస్టల్స్ లో ఉండి ప్రభుత్వ పాఠశాలలో చదివే వారి సంఖ్య తగ్గుతుండటం కూడా మరో కారణంగా భావించవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టడానికి మరియు ఎక్కువగా కొత్త విద్యార్థులు ఎందుకు చేరడం లేదో ప్రభుత్వ పెద్దలు పునః పరిశీలించుకోవల్సిన ఆవశ్యకత ఏర్పడిందని,ఇదే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల మనుగడే కష్టమౌతుందని పలువురు భావిస్తున్నారు.

## ఉచిత పుస్తకాలు, బ్యాగులు పంపిణీ



**జగ్గయ్యపేట 17 (వార్తప్రభ)** ముక్త్యాల మెయిన్ రోడ్ లో ఉన్న సెంట్రల్ స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందింస్తున్న ఉచిత పుస్తకాలు,బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. బ్యాగుల నాణ్యతను మెరుగుపరిచి పార్టీ సింబల్స్ లేని బ్యాగులు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఆహ్వానం మేరకు గెల్లా సంధ్యారాణి వైకుంఠేశ్వరరావు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి పిల్లలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అంతర్జాతీయ స్థాయి పాఠ్యపుస్తకాలను స్కూలు బ్యాగులు వసతులను ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని వారి కుటుంబానికి పాఠశాలకు మన జగ్గయ్యపేట కి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిల్లలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. స్కూలుకు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నా శక్తివంచను లేకుండా స్కూల్ కి అభివృద్ధికి కృషి చేస్తానని సంధ్యారాణి చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయశ్రీ. పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు జాఫర్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది కొత్తగా స్కూల్లో స్కూల్లో బాధ్యతలు చేపట్టిన విజయ శ్రీ కి అభినందించి సన్మానం చేయడం జరిగింది.

## చదువుకునే ప్రతి విద్యార్థికి భరోసా ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కొండపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ – 2 చుట్టుకుదురు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ లో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ) మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ విద్యకు ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు నగదు పురస్కారం అందించి వారి ఉన్నత చదువులకు సహకరిస్తానని వాగ్దానం చేసినట్లు తెలిపారు. వచ్చే ఏడాది జిల్లాలో కొండపల్లి బాలికల హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, హెచ్ఎం బి.హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది



**ఇబ్రహీంపట్నం, జూన్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**తెలుగుదేశం పార్టీ దళితులకు మరియు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకమైన పార్టీని మరోసారి రుజువందని అన్నారు వైఎస్ఆర్సిపి ఎన్టీఆర్ జిల్లాఐటీ వింగ్ అధ్యక్షులు పచ్చిగోళ్ళ పండు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వైస్– మున్సిపాలిటీ లో సగం భాగమైన ఇబ్రహీంపట్నం లో అంత మంది ప్రజాస్వామ్యం గా ఎన్నకొని విజయం సాధించిన కౌన్సిలర్స్ ఉండగా కనీసం ఒక వైస్ చైర్మన్ పదవి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరం అన్నారు. ముఖ్యంగా ఎస్సీలకి,ఎస్టిలకి మైనారిటీలకి కనీసం ఒకరికి కూడా వైస్ చైర్మన్ పదవి కేటాయించకపోవడంతో టిడిపి పార్టీ దళిత వ్యతిరేకత పార్టీ అని అర్థమవుతుంది.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకి న్యాయం జరిగేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లు

**పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు**



**జగ్గయ్యపేట జూన్ 17 (వార్తప్రభ)**అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 21న జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించే యోగా దినోత్సవం కార్యక్రమం సందర్భంగా మార్కెట్ యార్డులో సన్నాహక ఏర్పాట్లు ను జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని, జగ్గయ్యపేట శాసనసభ్యులు, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ,మాజీ మంత్రి, నెట్టెం రఘురాం , జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొనన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డులో జరిగే కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఏర్పాటులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సిబ్బంది , పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## వైమానిక దళం లో ఉద్యోగాలు పొందాలి

**రాయచోటి, జూన్ 17 (వార్తప్రభ):** భారత వైమానిక దళంలో యువకులు ఉద్యోగాలు పొందాలని భారత వైమానిక దళానికి చెందిన ఉన్నతాధికారులు సందీప్ కుమార్, సురేంద్ర సింగ్ లు సూచించారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల భారత వైమానిక దళం ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నుండి వచ్చిన భారత వైమానిక దళానికి చెందిన కార్పోరల్స్ శ్రీ ఎన్. సందీప్ కుమార్ మరియు శ్రీ సురేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైద్య, శారీరక అర్హతలతో పాటు ప్రవేశ పరీక్షల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాలు పొందవచ్చని వారు వివరించారు.

# జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ వేగవంతం చేయండి..

**మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయండి.**
**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.**





**విజయవాడ, జూన్ 17 (వార్తాప్రభ)**విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణ, పెడన %-% విసన్నపేట 216ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ పనులను వేగవంతం చేసి నివేదికలను సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహణ వంటి పలు అంశాలపై మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారికి సంబంధించి 226 కి.లో మీటర్ల ఆరు లైన్లల విస్తరణలో భాగంగా నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగ్రంచిప్రోలు మండలాలలో జాతీయ రహదారుల అధికారులకు ఎన్‌జాయిమెంట్ సర్టిఫికెట్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపవలసి ఉందన్నారు. అనుమంచిపల్లి, షేర్‌మహమ్మద్‌పేట, తోటచర్ల, భీమవరం గ్రామాలకు సంబంధించి ఆయా మండల తహాశీల్దార్లు ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెడన %-%విసన్నపేట 216 ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి జిల్లాలో విసన్నపేట తిరువూరు మండలాలలో 9 గ్రామాల నుండి ప్రతిపాదనలు రావాల్సి ఉండగా 5 గ్రామాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మిగిలిన గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్‌డివోకు సూచించారు. అవుటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల అధికారులు అవసరమైన భూమికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని రికార్డులను పరిశీలించి 3ఏ రిపోర్టు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు సంబంధించి కంచికచర్ల, మైలవరం, జి. కొండూరు మండలాలలో 3ఏ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారి గ్రీన్‌ఫీల్డ్ ఎల్మెన్‌మెంట్ సంబంధించి 273 ఎకరాలకు గాను 243 ఎకరాలను సేకరించడం జరిగిందని మిగిలిన 30 ఎకరాల పట్టా భూమిని సేకరించేందుకు 3ఏ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి భూములను సర్వే చేసి 3డి రికార్డులను సమర్పించాలన్నారు. భూములను సర్వే చేసేందుకు సర్వేయర్లు అందుబాటులో లేకుంటే ఇతర మండలాల నుండి సర్వేయర్లను డిప్యూటేషన్‌పై నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డివోకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సూచించారు. సమావేశంలో విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డివోలు కె. చైతన్య, కె. బాలకృష్ణ, కె. మాధురి, ఎన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఎం.విద్యాసాగర్ (విజయవాడ), ఎం రామాంజనేయ రెడ్డి (ఖమ్మం), టి. పార్వతీశం (అమరావతి), సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలు భేష్

**● మహిళల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ● రేపు, ఎల్లుండి గుంటూరు, తిరుపతిలో మహిళలకు అందుబాటులో ఉంటా ● డాక్టర్ అర్చన మంజుందార్, జాతీయ మహిళా కమిషన్ సభ్యులు**







**విజయవాడ, జూన్ 17 (వార్తాప్రభ)**పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని, మోర్టాలిటీ రేటు కూడా తక్కువగా ఉందని జాతీయ మహిళాపటాన్ కమిషన్ సభ్యులు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. మూడు రోజుల రాష్ట్ర పర్యటన లో భాగంగా మొదటి రోజు మంగళవారం సాయంత్రం విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిని, వన్ స్టాప్ సెంటర్ ను జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ అర్చన మజుందార్ ఆద్యంతం అన్ని మహిళా వార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ లో బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ అర్చన మజుందార్ మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు, తిరుపతిలలో మూడు రోజుల పాటు పర్యటించి మహిళలకు పనిప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో పరిశీలిస్తామన్నారు. ఈ రోజు పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలు పరిశీలిస్తే చాలా బాగున్నాయని, ఇంకా చిన్న, చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సరిచేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు కు సూచించానన్నారు. ఆసుపత్రి పరిసరాలు హైజీనిక్ గానే ఉన్నాయన్నారు. మహిళలకు వార్డుల్లో మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారని, రోజువారీ బెడ్ షీట్స్ కూడా మారుస్తున్నారన్నారు. అదేవిధంగా మహిళల భద్రత, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. డాక్టర్స్ కూడా నిరంతరం అందుబాటులో ఉంటూ, మంచి టీమ్ వర్క్ తో ఇక్కడ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి లైగింక వేధింపులపై సిబ్బందిలో అవగాహన కల్పించాలన్నారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండాలని సూపరిండెంట్ కు తెలియజేయగా ఇప్పటికే కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఆ కమిటీ మూడు నెలలకు ఒకసారి సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు.. మహిళలను లైంగికంగా వేధింపులకు ఏమైనా గురిచేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, వారు ఉపయోగించే టాయిలెట్స్ ఎలా ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకోవడంతోపాటు స్వయంగా పరిశీలించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని పేషెంట్స్ కు, సిబ్బందికి సూచించారు. డాక్టర్స్ డ్యూటీ రూములు, పీజీ డాక్టర్ల సేఫ్టీ, డ్యూటీ సమయాల్లో సౌకర్యాలు వారిని అడిగి తెలుసుకున్నారు. మాకు సౌకర్యాలు బాగానే ఉన్నాయని పీజీ డాక్టర్లు తెలిపారు. బాలికలు, మహిళల రక్షణ కోసం, వారి సాధికారత కోసం మహిళా కమిషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉపయోగపడే వన్ స్టాప్ సెంటర్ ను సభ్యులు పరిశీలించి బాధితులతో భేటీ అయ్యారు. అక్కడకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన వసతి, సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డొమెస్టిక్ వైలెన్స్, పోక్స్ కేసులు, అట్రాసిటీ కేసులపై జాతీయ మహిళా కమిషన్ సభ్యులు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాష్ట్రం నుంచైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు ఆ రాష్ట్రంలో పర్యటించి మహిళల పరిస్థితి ఏవిధంగా ఉందో జాతీయ మహిళా కమిషన్ అంచనా వేస్తుందన్నారు. మహిళలు పనిచేసే ప్రదేశంలో ఎలా ఉన్నారో, అక్కడ వాతావరణం ఎలా ఉందో, వేధింపులకు ఏమైనా గురౌతున్నారో చూస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భవతులకు, బాలింతలకు ఎలాంటి సౌకర్యం కల్పిస్తున్నారు, మోర్టాలిటీ రేట్ ఎలా ఉంది, డాక్టర్స్ బాగా చూస్తున్నారా లేదా అని ఈ రోజు పరిశీలించారన్నారు. విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని తెలిపారన్నారు. మహిళల రక్షణ కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేస్తామన్నారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పాత ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఏ.వెంకటేశ్వరరావు, ఆర్‌ఎమ్ వో లు డాక్టర్ శోభ, శ్రీనివాస రాజు, ఆసుపత్రి సిబ్బంది, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా, తదితరలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.. యార్లగడ్డ

**కొండపావులూరు లో ఎన్డీఆర్ఎఫ్ వద్ద వంతెన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ**





**గన్నవరం :జూన్ 17 (వార్తాప్రభ)** గన్నవరం మండలం, కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ క్యాంపస్ సమీపంలో 1కోటి 50 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేసిన గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్నున్న వంతెనకు ఎన్టీఆర్ ఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూఎన్డీఆర్ఎఫ్ లాంటి ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థ నా నియోజకవర్గంలో ఉండడం నాకు చాలా గర్వంగా ఉంది.సుమారు నాలుగు నెలల క్రితం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎన్ డి ఆర్ ఎఫ్ కు రావడం జరిగింది. మనకు ఇటీవల సంబంధించిన వరదలు విపత్కర పరిస్థితుల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ద్వారా ఎంతో మందిని కాపాడాం. వరదల సమయంలో ఎన్టీఆర్ ఎఫ్ క్యాంపస్లో 4-5 బోట్లు ఉన్న పరిస్థితి. తర్వాత పంజాబ్ నుంచి బోట్లను తెప్పించడం పరిస్థితులు చూశాం. ఎన్ డి ఆర్ ఎఫ్ ఈ రాష్ట్రంలో ఎక్కడ విపత్కర పరిస్థితి నెలకొన్న ముందుండి విపత్తుల నుండి ప్రజలను రక్షించడానికి పనిచేస్తుంది.గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండంగానే ఎన్టీఆర్ కు స్థలం కేటాయించిన పరిస్థితి.తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్టీఆర్ సంస్థలను ఓపెన్ చేయడానికి అమిత్ షా ఇక్కడికి వచ్చారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న ఎన్డీఆర్ఎఫ్కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఈ ప్రభుత్వం ముందుంటుంది.విపత్కర పరిస్థితుల్లో అందర్నీ రక్షించే ఎన్ డి ఆర్ ఎఫ్ కు వారు వెళ్లే దారిలో ఈ వంతెనను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. ఈ కార్యక్రమం లో గన్నవరం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం కోసం అధికారం కాదు.. సమాజ శ్రేయస్సు కోసమే అంటున్న భీష్మ నీతి.. విజయం కోసం ఏమి చేయాలంటే..



చరిత్రలో అతిపెద్ద యుద్ధం మహాభారతం. మహాభారతంలో శ్రీ కృష్ణుడు, అర్జునుడు సహా చాలా మంది గొప్ప వ్యక్తులు ఉన్నారు. వారిలో ఒకరు భీష్మ పితామహుడు. మహాభారత యుద్ధానికి ముందు, తరువాత భీష్మ పితామహుడు మానవ జీవితానికి సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలను చెప్పాడు. మహాభారత యుద్ధంలో గొప్ప యోధులలో భీష్మ పితామహుడు ఒకరు. దీనితో పాటు అతను గొప్ప తత్వవేత్త కూడా అతను చెప్పిన విషయాలను భీష్మ నీతి అంటారు.చరిత్రలో అతిపెద్ద యుద్ధం మహాభారతం. మహాభారతంలో ముఖ్యమైన వ్యక్తుల్లో భీష్మ పితామహుడు ఒకరు. కురు వృద్ధులైన భీష్మ పితామహుడు మనిషి జీవితంలో చేయాల్సిన ముఖ్యమైన విషయాలను అనేకం చెప్పాడు. భీష్మ పితామహుడు గొప్ప యోధుడు మాత్రమే కాదు గొప్ప తత్వవేత్త కూడా. అతను చెప్పిన విషయాలను భీష్మ నీతిగా పరిగణిస్తారు. నేటికీ ఈ విషయాలు ఒక వ్యక్తికి మార్గదర్శకంగా పనిచేస్తాయి. హస్తినాపురాన్ని రక్షించడానికి భీష్మ పితామహుడు తన జీవితాంతం బ్రహ్మచర్యం పాటిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఇచ్ఛా మృత్యువు వరం పొందాడు. భీష్ముడు కౌరవుల పక్షాన యుద్ధంలో పాల్గొన్నప్పటికీ.. అంపశయ్య మీద ఉన్న సమయంలో పాండవులకు జీవించే మార్గాన్ని బోధించాడు. అతని విధానాలు నేటికీ అనుసరణీయం. ఈ విధానాలను పాటించిన వ్యక్తి తన జీవితంలో విజయం సాధించవచ్చు. ఒక వ్యక్తి విజయం సాధించాలంటే అనుసరించాల్సిన కొన్ని విషయాలను తెలుసుకుందాం.త్యాగ భావన. ఒక వ్యక్తి ఏదైనా పొందాలనే దురాశతో ఉండటమే కాదు అతనిలో త్యాగ భావన కూడా ఉండాలి. త్యాగం లేకుండా విజయం లేదు. త్యాగం లేకుండా వ్యక్తి ఎలాంటి భయం నుంచి విముక్తి పొందలేడు. జీవితంలో అనేక విషయాలను త్యాగం చేయడం ద్వారా మాత్రమే అంతర్గత ఆనందం లభిస్తుంది.నిర్లక్ష్యం చేయవద్దు. భీష్మ పితామహుడు చెప్పిన దాని ప్రకారం వ్యక్తి అందరితో ప్రేమగా మాట్లాడాలి. మధురమైన మాటలు ఎవరి హృదయాన్నైనా గెలుచుకోగలవు. ఎవరి హృదయాన్ని అయినా గాయపరిచే పదాలను ఉపయోగించవద్దు. అలాగే ఇతరుల గురించి చెడుగా మాట్లాడవద్దు. ఎవరినీ విమర్శించవద్దు.స్త్రీల పట్ల గౌరవం రామాయణం, మహాభారతం వంటి సంఘటనల వెనుక ప్రధాన కారణం స్త్రీలను అవమానించడం. స్త్రీని అవమానించినప్పుడల్లా విపత్తు సంభవించింది. కనుక ఏ స్త్రీని ఎప్పుడూ అవమానించవద్దు. ఎల్లప్పుడూ స్త్రీని గౌరవించండి. స్త్రీ అంటే లక్ష్మీ స్వరూపం.ఆనందాన్ని సాధించడం మూరు?లు లేదా అత్యున్నత జ్ఞానాన్ని పొందిన వారు మాత్రమే జీవితంలో ఆనందాన్ని పొందగలరని భీష్మ పితామహుడు చెబుతున్నాడు. ఈ రెండింటి మధ్య చిక్కుకున్న వ్యక్తులు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండరు.సామాజిక సంక్షేమం భీష్మ పితామహుడు చెప్పిన ప్రకారం కేవలం ఆనందాన్ని అనుభవించడానికి అధికారాన్ని ఉపయోగించవద్దు. అధికారం పొందిన తర్వాత.. సమాజ శ్రేయస్సు కోసం కష్టపడి పనిచేయాలి. అలా చేయాలా వద్దా అనేది అధికారంలో ఉన్నవారి చేతుల్లోనే ఉంటుంది. కనుక అధికారంలో ఉన్నవారు సమాజ శ్రేయస్సు గురించి తెలుసుకోవాలి.లక్ష్యాలు పెట్టుకోండి. భీష్మ పితామహుడు .. ఒక వ్యక్తి విజయం సాధించాలనుకుంటే.. అతను మొదట తన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. ఇతరుల చేతుల్లో కీలుబొమ్మగా మారకుండా తమ సొంత ఉనికిని సృష్టించుకోవాలి. దీని కోసం తన సొంతం మార్గాన్ని , లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. కాలానికి అనుగుణంగా తనను తాను మార్చుకునే వ్యక్తి అంతిమ ఆనందాన్ని పొందుతాడు.మార్పును అంగీకరించండి మార్పు అనేది ఈ ప్రపంచంలో మార్పులేని నియమం. ఏ కాలం లేదా వ్యక్తి శాశ్వతంగా ఉండడు. ప్రతిదీ మారుతుంది. ఆత్మ కూడా ఒక శరీరాన్ని వదిలి మరొక శరీరాన్ని ప్రవేశిస్తుంది. కనుక భీష్మ పితామహుడు ప్రతి మనిషి మార్పును అంగీకరించాలని చెబుతున్నాడు.

## కన్నుల పండువగా హిల్ కౌంటీ "శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం"....



**నిజాంపేట్ జూన్ 17 (వార్తాప్రభ)** : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి హిల్ కౌంటీ లోని "శ్రీ వెంకటేశ్వర దేవస్థానం" నందు మంగళవారం నిర్వహించిన దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు భూపాల్ రెడ్డి, అజయ్ సాగి, పరిమళ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివ రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రదీప్ తాళ్లూరి, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాట కేసులో రౌడీ షీటర్ రిమాండ్.

**ఎస్. ఐ. రమాదేవి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 17 (వార్తాప్రభ)** సుజాతనగర్. మండలం లోని హరిలాల్ తండా గ్రామానికి చెందిన మాలోత్ అరుణ, అను మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ అయినా మాలోత్ విజయకుమార్, అతని తల్లి మాలోతు గోపి, అదే గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ అను వ్యక్తులు 03.06.2025 నాడు బీరు సీసాతో దాడి చేసి కొట్టారని. గొడవను ఆపడానికి వచ్చిన మాలోత్ నారాయణ, బద్రి, సుశీల లను కూడా కొట్టి గాయపరిచినారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సుజాతనగర్ ఎస్. ఐ. ఎం రమాదేవి కేసు దర్యాప్తు చేసి మాలోత్ విజయ్ కుమార్ ,మాలోత్ సంతోష్. మాలోతు గోపీలను మంగళవారం అరెస్టు చేసి కొత్తగూడెంలోని కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు మరణించారు ఈ కేసులో ముద్దాయి అయినా మాలోత్ విజయ్ కుమార్ గతంలో కూడా పలు కొట్లాట కేసులలో ముద్దాయిగా ఉన్నందున అతని మీద రౌడీషీట్ కూడా సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఉన్నదని సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మరియు సస్పెక్ట్ షీటర్లు ఎవరైనా ఏదైనా కొట్లాటలు, గొడవలు చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోబడతాయని. మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్ ఐ రమాదేవి తెలిపారు

## తల్లికి వందనం సక్సెస్ తో జగన్ కు కడుపు మంట పెరిగింది- ఎంఎల్‌ఏ కాగిత..



**కృత్తివెన్ను జూన్ 17 (వార్తాప్రభ)** తల్లికి వందనం గ్రాండ్ సక్సెస్ అవడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కడుపు మంట పెరిగిందని, అందుకే తమ బ్లూ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని, ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరకాలం ఆయన సందర్భంగా 67 లక్షల మంది విద్యార్థులకు 8700 కోట్లు తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని కాగిత తెలియజేశారు.జగన్ పాలనలో 42 లక్షల మందికి ఇస్తే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 67 లక్షల ఇరవై ఏడు వేల మంది విద్యార్థుల తల్లి ఖాతా లకు జమ చేయడం జరిగింది అని అన్నారు. ఓటమి ప్రభుత్వ ఆశయాలతో మొన్న జరిగిన ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుంటే ఈ వైసీపీ ప్రభుత్వం వారికి నిద్ర పట్టడం లేదు అని విమర్శించారు. విద్యార్థుల తల్లుల ముఖాలలో చిరునవ్వులతో వెలుగుతున్నాయి అంటే కారణం మంత్రి లోకేష్ బాబే అని అన్నారు. పాఠశాలలు తెలిసే కాలంలో ఈ పథకాన్ని అమలు చేయడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి అండ్ కో మాత్రం కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తోంది అని ఒకవైపు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తూ, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంఎల్‌ఏ కాగితా అన్నారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు తండ్రి గారు మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం చిత్రపటం కు గాజువాకలో ఘన నివాళి అర్పిస్తున్న అఖిల యాదవ మహాసభ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా యాదవ యువ నాయకులు దాది గోపాల్ యాదవ్, ఏలూరు యాదవ్ సంఘం నాయకులు పెద్దిబోయిన సుబ్బారావు యాదవ్ తదితరులు...**వార్తా ప్రభ, విజయవాడ**

# రాష్ట్ర ముఖచిత్రంలో "గుడివాడ"ను ప్రత్యేక స్థానంలో నిలుపుతా : ఎమ్మెల్యే రాము

● గుడివాడలో పి.4 సిస్టమ్ పై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..
నియోజకవర్గంలో పి 4 యాక్షన్ ప్లాన్ ప్రారంభం..






**గుడివాడ,జూన్ 17 (వార్తాప్రభ) :** గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని.. రాష్ట్ర ముఖచిత్రంలో గుడివాడకు ప్రత్యేక స్థానంలో నిలిపేలా కష్టపడతానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పిపబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ (పి4), ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్-బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై ఎమ్మెల్యే రాము సమీక్ష నిర్వహించారు. గుడివాడ పరిపాలక సంఘ కౌన్సిల్ హాల్లో ఆర్డిఓ బాలసుబ్రమణ్యంతో కలిసి అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం సహా సాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనే ఈ పథకం లక్ష్యమని ఆ దిశగా మనందరం ముందుకు సాగుదామని అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము అన్నారు. పి 4 విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న సమాచారం, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభల ధ్రువీకరణ ద్వారా గుర్తిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పి 4 పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన గుడ్లవల్లేరు మం॥లోనీ కూచికాయలపూడి గ్రామంలో ఇటీవల నిర్వహించిన సర్వే వివరాలను ఎమ్మెల్యే రాముకు అధికారులు వివరించారు. గ్రామంలోని 100 కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు మెగా సంస్థ ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన కుటుంబాల ఆర్థిక బలోపేతానికి తీసుకోబోతున్న చర్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగాలు కల్పన, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు. పి 4 సంక్షేమ ఫలాలు పేద కుటుంబాలకు అందించడంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో గుడివాడ అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, తాసిల్దార్లు లోకరాజు, కిరణ్, గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవోలు విష్ణు ప్రసాద్, ఎంపీడీవో సారధి, ఎంపీడీవో నాగ మల్లేశ్వరి, మున్సిపల్ ఎం.ఈ. ఏఎస్ఎన్ ప్రసాద్, డి.ఈలు వరప్రసాద్, సతీష్ చంద్ర, గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా సర్వసభ్య సమావేశం

● విధి నిర్వహణ మర్చిపోవద్దు....ప్రోటో కాల్ పాటించండి-ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ ● సమస్యలపై పలు శాఖ అధికారులను నిలదీసిన ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు ● ప్రైవేట్ స్కూల్స్ లలో ఫీజుల నియంత్రణ లేదని సభ్యుల మండిపాటు ● స్కూల్స్ లో బుక్స్ స్టాల్స్ నడపడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన సభ్యులు ● కవులూరులో మట్టి అక్రమ రవాణాపై డోల ఫైర్ ● పలు శాఖల అధికారుల గైర్హాజరపై సభ్యులు ఆగ్రహం







**ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈసారి రసాభాసగా మారింది.ప్రోటోకాల్,ప్రైవేట్ స్కూల్స్ లలో ఫీజుల నియంత్రణ,బుక్స్ స్టాల్స్ నడపడం, కవులూరులో మట్టి అక్రమ రవాణాపై, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి, వెల వెల బోతున్న మినీ గోకులాల షెడ్లు,తదితర అంశాలపై సభ వాడివేడిగా జరిగింది.మరోవైపు సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు తరచూ గైర్హాజర్ అవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**జి.కొండూరు,జూన్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం కమ్యూనిటీ హాలులో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది.అధికారుల సమీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే సభలో రచ్చ రచ్చ గా మారింది. సభకు హాజరైన పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు పలు సమస్యలు లేవనెత్తారు.

**ప్రైవేట్ స్కూల్స్ లలో ఫీజుల నియంత్రణ లేదని మండిపడ్డా సభ్యులు:** ప్రైవేట్ స్కూల్స్ లలో ఫీజుల నియంత్రణ లేదని, ఫీజుల వివరాల బోర్డులు ఏర్పాటు చేయడం లేదని, ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్స్ లలో ప్రత్యేకంగా బుక్స్ స్టాల్స్ ఏర్పాటు చేసి ఎలాంటి జీఎస్టీ లేకుండా వేలకు వేలు వసూలు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల విద్యాశాఖ అధికారులు పి.వి.నరసింహారావు,వీరస్వామి లను సభ్యులు ప్రశ్నించారు.తల్లి ఒడి కింద ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి రూ. 2,000 ల చొప్పున కోత విధిస్తోందని ఆ మొత్తం తో ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ కు ఖర్చు చేస్తుందని,మరి ప్రైవేటు స్కూల్స్ లో కట్ చేస్తున్న రూ. 2 వేలు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.టిసి లకు కూడా రూ. 1000 నుంచి రూ.1500 లు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారంగా స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తుందని అన్నారు.

**కవులూరులో మట్టి అక్రమ రవాణాపై డోల ఫైర్:** మండలంలోని కవులూరు గ్రామంలో గత పది రోజులుగా అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యులు డోల మధు రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.మూడు నెలలకోసారి ఏదో సమావేశం పెడుతున్నారు తప్పా కనీసం ఒక్క సమస్య పరిష్కరించామని చెప్పండని అధికారు లను ప్రశ్నించారు.టోకెన్లు పెట్టి మరీ అడ్డగోలుగా మట్టి అమ్ముకుంటున్నారని మధు ఆరోపించారు. మరీ ఇంత అరాచకం ఎప్పుడూ లేదన్నారు.గండ్లు కి తోలకుండా ఇటుక బట్టీలకి అమ్ముకోవడానికి పొలాల్లో పెద్ద ఎత్తున డంప్ చేస్తున్నారని దీనికి ఎవరు పర్మిషన్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**గ్రామాలలో ప్రోటోకాల్ పాటించడం లేదు:** గ్రామాలలో అధికారికంగా నిర్వహించే కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించడం లేదని దుగ్గిరాలపాడు,గంగినేని పాలెం,తెల్లదేవరపాడు గ్రామాల సర్పంచ్ లు జడ రాంబాబు,ఉమ్మడి ప్రసాద్, పిల్లి రామారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రేషన్ షాపులు పునః ప్రారంభం చేసేటప్పుడు అధికారులు ప్రోటోకాల్ పాటించక పోవడంపై సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.గ్రామ ప్రథమ పౌరులకే ప్రాధాన్యత ఇవ్వకపోతే ఎలా? ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని అన్నారు. గంగినేని పాలెం లో వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టడాన్ని ఆ గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు అధికారులను ప్రశ్నించారు.

**పంచాయతీ లైట్లు అప్ప చెప్పండి:** రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు తెల్లదేవరపాడు గ్రామపంచాయతీ కి సంబంధించి 21 వీధి లైట్లు తొలగించారని అవి ఎక్కడున్నాయో చెప్పాలని, అవి తిరిగి గ్రామ పంచాయితీకి అప్పచెప్పాలని సర్పంచ్ ఉమ్మడి ప్రసాద్ విద్యుత్ శాఖ అధికారులను అడిగారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలపైన అడగాపెట్టకుం డా 11 కెవి లైన్ ఎందుకు లాగారని ప్రసాద్ విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు. అన్నింటికీ రూల్ పాటించాలని చెబుతున్న మీరే రూల్స్ ఎందుకు పాటించలేదన్నారు.నెలనెలా విద్యుత్ అదనపు చార్జీలు (ఎఫ్ పిపి)వేస్తున్నార ని ఈ చార్జీలు ఏప్పటివరకు వేస్తారని ప్రశ్నించారు.విద్యుత్ తయారు అవుతున్న అన్ని రోజులు ఈ చార్జీలు ఉంటాయని లైన్ మాన్ జార్జి సమాధానం ఇచ్చాడు.

**విధి నిర్వహణ మర్చిపోవద్దు....ప్రోటో కాల్ పాటించండి-ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ**

విధి నిర్వహణ మర్చిపోవద్దని, ప్రోటోకాల్ పాటించాలని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధికారులను హెచ్చరించారు.మినీ గోగులం షెడ్డు ఏ పర్పస్ తో కడుతున్నారో అది ఫుల్ ఫిల్ కావడంలేదన్నారు.మండలంలో ఎక్కడ చూసినా మినీ గోకులాల షెడ్లు అలంకారప్రాయం గా దర్శనమిస్తున్నాయని ఒక్క గేద కూడా కనిపించడం లేదని ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ వెటర్నరీ డాక్టర్ ని ప్రశ్నించారు. చాలా చోట్ల ఈ షెడ్లు వెలవెలబోతున్నాయని అన్నారు.అసలు గేదెలే లేనివారికి షెడ్లు ఎలా మంజూరు చేస్తున్నారని ప్రశ్నించారు. మండల పరిషత్తు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో జర్మన్ టెక్నాలజీ తో మర్మతులు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రాణన సర్వసభ్య సమావేశానికి అన్ని హంగులతో కార్యాలయ భవనాన్ని తీర్చిదిద్దనున్న ట్లు వెల్లడించారు.కమ్యూనిటీ హాలుకు కూడా ఒక డైనింగ్ హాల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని, దీనివల్ల మండల పరిషత్ కు నిధులు సమకూరుతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధికారుల గైర్హాజరపై సభ్యులు మండిపాటు:** మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి కొంతమంది( కొన్ని శాఖల) అధికారులు తరచూ గైర్హాజర్ అవుతుండటంపై సభ్యులు మండిపడ్డారు.ముఖ్యంగా ఆర్ అండ్ బి ఏఈ, ఇరిగేషన్, ఫారెస్ట్, తదితర శాఖల అధికారులు ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఏంఈవోలు పజ్జూరు వెంకట నరసింహారావు, వీర స్వామి,పంచాయతీ రాజ్ ఏఈ ఏఈ సాంబశివరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నవీన్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ షీమా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఇందుపల్లి అన్నమ్మ, డి. జోజి కటాక్షం, ఏ పి వొ భాస్కర్, డాక్టర్ లక్ష్మీప్రసన్న మండల ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి శ్రీనివాసరావు మండల పరిషత్తు ఏవో ఈశ్వరి దేవి,వైస్ ఎంపీపీ ఎంపిటీసీ లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ భాగ్యవతి సేవలు అభినందనీయం..



**గుడివాడ,జూన్ 17 (వార్తాప్రభ) :** సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుడివాడ ట్రాఫిక్ (ఏఎస్ఐ) భాగ్యవతి సహకారంతో స్థానిక కేటీఆర్ కాలేజీ రోడ్ లో ఉన్న శిరీష రిహాబిలిటేషన్ సెంటర్ (మానసిక వికలాంగుల చిన్నారుల పునరావాస కేంద్రం) విద్యార్థులకు నోటు పుస్తకములు మరియు స్టేషనరీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఎస్ఎన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బెండి సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నేను చూస్తూ ఉన్నాను. అన్ని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలేఅని అన్నారు. అలాగే భాగ్యవతి గారు గత 5 సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవలు చేస్తున్న ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, యాదవ సంఘం నాయకులు జాజుల తాతారావు, హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాస్, శిరీష రిహాబిలిటేషన్ నిర్వాహకులు మధులత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఐ ఎఫ్ టి నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల

● త్వరలోనే పనులు ప్రారంభం
● ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ, జూన్ 17 (వార్తాప్రభ) :** యు. కొత్తపల్లి మండలం పొన్నాడ వద్ద నిర్మించనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ( ఐ ఐ ఎఫ్ టి) క్యాంపస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 25 కోట్లు నిధులు విడుదల చేసిందని, ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు నిధులు బదిలీ అయ్యాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీని వాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం కాకినాడకు ప్రతిష్ఠాత్మక ఐ ఐ ఎఫ్ టి మంజూరు అవ్వగా, జేఎన్టీయూ తరగతులు నిర్వహిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో క్యాంపస్ శాశ్వత నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా రూ 229.81 కోట్ల వ్యయంతో పొన్నాడ వద్ద 25 ఎకరాలు విస్తీర్ణంలో క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. ఈ దశలో గత ఏడాది నవంబర్ లో క్యాంపస్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను వ్యక్తిగతంగా కలిసి కలిసి ఒత్తిడి తేవడం తో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం చొరవ తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను అభ్యర్థించడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం క్యాంపస్ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ. 25 కోట్లు నిధులు విడుదల చేసిందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల అవడంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, త్వరిత గతిన పనులు పూర్తి చేసి క్యాంపస్ ను అందుబాటులో తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం




**గుడివాడ,జూన్ 17 (వార్తాప్రభ) :** ఈనెల ది 16/06/2025న గన్నవరం ఎయిర్ పోర్ట్ వారి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ చైర్మన్ డా॥ టి ఎస్ .ఎస్ బాలాజీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఎయిర్పోర్ట్ డైరెక్టర్ శ్రీ ఎం లక్ష్మీకాంత్ రెడ్డి చైర్మన్ బాలాజీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విమానాశ్రయ డైరెక్టర్ అధికారులు మరియు సిబ్బంది 36 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, జిల్లా ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీహరి, శ్రీనివాస్ గన్నవరం రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ మాధవి మరియు సబ్ బ్రాంచ్ ప్రతినిధులు డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ హనుమంతయ్య, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను రెడ్ క్రాస్ తరుపున అభినందించారు.

# ఎంపీపీ చినబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం....



**కృత్తివెన్ను,జూన్ 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వెలివెల చిన్నబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పలు శాఖల యొక్క పని తీరుపైన చర్చ నిర్వహించారు. మొదట హౌసింగ్ శాఖకు సంబంధించి బంటుమిల్లి జగనన్న కాలనీలో నీరు ఎక్కువ మొత్తంలో నిలవడం వలన లబ్దిదారులు ఇండ్లను నిర్మించుకోలేకపోతున్నారని ఎంపీటీసీ కమల్ భాష ప్రశ్నించగా హౌసింగ్ ఏఈ మణికంఠ ఎస్టిమేషన్ ను సంబంధిత అధికారులకు పంపామని సాంక్షన్ రాగానే పనుల మొదలు పెడతామని ఏఈ బదులిచ్చారు. ఎన్ ఆర్ జి ఎస్ అంశం పైన బంటుమిల్లి స్మశాన వాటిక దానిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని కోరగా త్వరలోనే పనులు మొదలు పెడతామని చెప్పారు. విద్యుత్ శాఖకు సంబంధించి బంటుమిల్లి సబ్ స్టేషన్ పైన చర్చ నిర్వహించారు.అనంతరం ఐ సి డి ఎస్ శాఖ పైన చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిన్నారి బాబు కొల్లా లలిత ఎంపీటీసీలు కమల్ భాష, పేటేటి వీరబాబు, పెందూరు మరియు చోరంపూడి మల్లంపూడి ఇతర ఎంపీటీసీలు పాల్గొన్నారు.మండలంలోని సర్పంచులు వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ఎంపీడీవో మరియు ఈవోపీఆర్డి మండల స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.



ది 17-6-25 వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు చిన్నం గంగాధర్ రావు ఇంటి వద్ద తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం (లంకా రాధాకృష్ణ మూర్తి జ్ఞాపకార్థం లంకా దినేష్ ) వితరణతో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో చిన్నం గంగాధర రావు, పిన్నమనేని వేణుగోపాలరావు, కేదారి రాఘవయ్య, ఉరిమి సురేంద్ర, జి రవీంద్ర కుమార్, బోయిన పోతురాజు, మట్టుపల్లి బలరాం, దండమూడి సీతారామస్వామి, కొలుసు సతీష్, బట్రాజు సాంబశివరావు, మహంకాళి వీరశేఖర్, దర్శి వెంకట సత్యనారాయణ, వీరమాచనేని శైలజ, తదితర సభ్యులు పాల్గొన్నారని కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ తెలిపారు.
-గుడివాడ,జూన్ 17 (వార్తాప్రభ) :

# ఖబర్దార్ జోగి రమేష్ !

● ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు. ● జోగి రమేష్ పై పాతర్ల రమేష్ ఫైర్



**అమరావతి,జూన్ 17 (వార్తాప్రభ) :** జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు చంద్రబాబు ఇంటి మీదకు వస్తానంటూ బలుపుతో మాట్లాడు తున్నావా? ఏమనుకుంటున్నావు నీకు దమ్ము ధైర్యం ఉంటే రా చూస్తాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, వైసీపీ నేత జోగి రమేష్ పై ఫైర్ అయ్యారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకో ఏమనుకున్నావు చంద్రబాబు ఇంటి మీద దాడికి వస్తావా? లేపోతే అసెంబ్లీని ముట్టడిస్తావా? రా నీకు దమ్ముందా? ఏం మాట్లాడుతున్నావ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోము అని ఆయన అన్నారు. వైసీపీ ఖబర్దార్ అని వైసిపి సైకోలను ఆయన హెచ్చరిస్తున్నాను. అమరావతి రాజధాని పై కొందరు వైసీపీ సైకోలు విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం కనిపించిందని ఆయన తెలిపారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక విభజన ఎదుర్కొన్నప్పటికీ కూడా ఎన్నికల ముందు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తల్లికి వందనం పథకాన్ని దిగ్విజయంగా అమలు చేశామని చంద్రబాబు ఏడాది పాలన సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళగా పరుగులు తీస్తున్నాయని ఆయన తెలిపారు. చంద్రబాబును, లోకేష్ లను వైసిపి సైకోలు విమర్శించడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు లోకేష్ లను వైసీపీ నేత వాసుపల్లి గణేష్ పిచ్చివాగుడు వాగుతున్నారని, చంద్రబాబు లోకేష్ లను విమర్శిస్తే చూస్తూ ఊరు కోమన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని లోకేష్ యాడాదిలోనే అనేక సంస్కరణలను తెచ్చారని పాతర్లరమేష్ కొనియాడారు.

# కూటమి నాయుకులు పాలాభిషేకం



**కృత్తివెన్ను,జూన్ 17 (వార్తాప్రభ) :** కృత్తివెన్నుమండలం నీడిపూడి గ్రామంలో తల్లికి వందనం పథకం కింద తల్లుల ఎకౌంటులో పిల్లలు అందరికీ నగదు జమ అయిన సందర్భంగా కూటమి నాయకులైన టువంటి ప్రధానమంత్రి మోదీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని అన్నారు కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులుపాశం సూర్యచంద్రరావు గ్రామ సర్పంచ్ పాశం కృష్ణ జనసేన గ్రామ అధ్యక్షులు పాశం ఆదిశేషా రావు గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి చంద్రాల గణేష్ టిడిపి గ్రామ ఉపాధ్యక్షులు పుప్పాల సుబ్రహ్మణ్యం టిడిపి కార్యదర్శి పాశం నాగరాజు గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పుప్పాల పాండురంగా రావు పుప్పాల నరసింహారావు దాసరి శ్రీనివాసరావు బండ్రెడ్డి ఆంజనేయులు రాయపూరెడ్డి వెంకటేశ్వరరావు . బిజెపి మండల అధ్యక్షులు ఏసు రాజు మరియు బిజెపి జనసేన టిడిపి మండల గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేవస్థానంకు చెందిన 18 ఎకరాల కు వేలం పాటల ద్వారా ఒక లక్ష 62 వేలు ఆదాయం



**పెనుగంచిప్రోలు,జూన్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి మెట్ట భూమి 18 ఎకరాలకు బహిరంగ వేలం నిర్వహించగా ఒక లక్ష 62 వేలు అమ్మ వారికి ఆదాయం వచ్చినట్లుగా ఆలయ కార్యనిర్వాహణాధి కిశోర్ కుమార్ తెలిపారు.

# మహిళల రక్షణ, మహిళా సాధికారతే జాతీయ మహిళా కమిషన్ లక్ష్యం

- మహిళలపై దాడులకు పాల్పడితే శిక్ష తప్పదు
- మహిళా కమిషన్ 24 గంటలు వారికి అందుబాటులో ఉంటుంది
- పది మంది సిబ్బంది దాటిన ప్రతి సంస్థలోనూ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేయాలి
- బాలికల రక్షణ కోసం చర్యలు తీసుకుంటాము.
- శ్రీమతి. డాక్టర్ అర్చన మంజుందార్, జాతీయ మహిళా కమిషన్ మెంబర్.




**విజయవాడ,జూన్ 17 (వార్తాప్రభ) :** బాలికలు, మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కు మహిళా కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ మెంబర్ శ్రీమతి. డాక్టర్. అర్చన మజుందార్ అన్నారు. దేశంలో ఎక్కడ మహిళకు అన్యాయం జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయ మహిళా కమిషన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన లో భాగంగా మొదటి రోజు మంగళవారం విజయ వాడలోని సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పాత ప్రభుత్వ వైద్యశాలను జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్. అర్చన మజుందార్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మజుందార్ మాట్లాడు తూ బాలికలు, మహిళలపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మహిళలను లైంగికంగా వేధింపులకు గురిచేసినా, దాడులు చేసినా మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పనిచేస్తున్న ఏ వ్యాపార సంస్థలైనా, విద్యాసంస్థలైనా, కార్యాలయాలైనా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీని సీనియర్ మహిళా ఉద్యోగిని ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని, బాధితులు ఏ సమయమైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని, తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలు, మహిళల రక్షణ కోసం, వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఐసీసీ(ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ) ఏర్పాటు చేశారా లేదా అని జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్ వాకబు చేశారు. వారం రోజుల్లో ఐసీసీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కళాశాలలో మహిళ రక్షణ చర్యలపై డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ నెంబర్ లు ఉండేలా చర్య లు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, కళాశాల ఉద్యోగులు, ప్యాకల్టీల సమస్యలను మొదట ఐసీసీ కమిటీ లో పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ ఆయా సంస్థల్లో ఏర్పాటు చేసిన ఐసీసీ ద్వారా బాధి త మహిళకు న్యాయం జరగపోతే రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్ దృ ష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి మహిళా ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందని వివరిం చారు. వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులతో పాటు ఏ రకంగానైనా మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. ఏడుకొండల రావు, ఐసీడీఎస్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాసనాలతో నిత్య యవ్వనం నూతనోత్సహం..

- యోగాసనాలను ప్రజలకు చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం..
- అందరికీ ఆరోగ్యం... వికసిత్ భారత్ లక్ష్యం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,జూన్ 17 (వార్తాప్రభ) :** యోగాసనాలతో ప్రతి ఒక్కరూ నిత్య యవ్వనంతో నూతనోత్సహాన్ని పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతారని యోగాసనాలను ప్రజలకు చేయాలన్నదే పభుత్వ ఉద్దేశమని, శతాబ్దాల క్రితం భారతదేశం యోగాసనాలకు కేంద్ర బిందువు అని తదనంతర కాలంలో కనుమరుగైన యోగాభ్యాసం "యోగాంధ్ర" పేరుతో తిరిగి పునరుజ్జీవింప చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగ మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా మంగళవారం బి ఆర్ టి ఎస్ రోడ్డులోని యోగా స్ట్రీట్ నందు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 202, వాకర్స్ క్లబ్, జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాసనాల ద్వారా శరీరక మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలుగుతా రన్నారు. రక్తపోటు, మధుమేహం, కండరాలు, మోకాళ్ల నొప్పులు, స్త్రీల కు సంబంధించిన రుగ్మతుల నుండి యోగాసనాల ద్వారా రక్షణ పొందవచ్చునన్నారు. యోగాసనాలను ప్రజల జీవన శైలిలో ఒక భాగంగా చేసేందుకు యోగాంధ్ర కార్యక్రమం ఎంతో దోహదపడుతు ందన్నారు. ఒక మంచి కార్యక్రమని ప్రజలు స్వీకరించేందుకు కొంత సమయం పట్టినప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ప్రతిరోజు యోగ స్ట్రీట్ లో వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో యోగాసనాలపై అవగాహన కల్పిస్తున్నామని వారి ద్వారా మరి కొంత మందిని చైతన్యవంతులను చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 10 లక్షల మంది యోగాసనాలను ఆచరించాలనే లక్ష్యంతో గ్రామ మండల పట్టణలలో ప్రతి రోజు యోగాసనాలపై శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇందుకు 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేసిన్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వాకర్ ఇంటర్నేషనల్ పూర్వపు గవర్నర్ టి. హనుమంతరావు మాట్లాడుతూ పతంజలి మహర్షి భారతదేశానికి అందించిన గొప్ప వరమే ఈ యోగ విద్య అన్నారు. మనిషి బతికినంత కాలం ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలను మించిన ఔషధం లేదన్నారు.సర్వరోగనివరణకు తోడ్పడే యోగాసనాలు ప్రాణామయం లను నిత్యం అచరిస్తే ధీర్ఘాయుషులుగా జీవిస్తారన్నారు. జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి జె. శివ మాట్లాడుతూ యోగాసనాల ద్వారా లభించే మానసిక శక్తి మంచి ఆలోచనలకు దోహదపడుతుందన్నారు. మాసోత్సవాలలోనే కాకుండా యోగా స్ట్రీట్‌లో ప్రతి రోజు యోగాసనాలపై శిక్షణ ఇచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వేమూరి బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశ జీవన విధానంలో ఒకనాడు యోగాసనాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉండేవన్నారు. భారతీయ సమాజంలో తిరిగి అటువంటి సంస్కృతి నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్రతి పౌరుడు నిత్యం యోగాసనాలు వేసేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 202 పూర్వపు గవర్నర్ అమర్‌నాథ్, గవర్నర్ ఎ. విజయలక్ష్మీ, కార్యదర్శి పి. పుష్పలత, కోశాధికారి టి. బాలాజీ, జెసిఐ ప్రతినిధులు కె. రాజేంద్రరెడ్డి, కె. గణేష్‌బాబు, జె. స్వాతి, దత్తాత్రేయ యోగా క్లబ్ ప్రతినిధులు డి. తిరుపతిరాజు, రఘు స్వామిజీ, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, డిఎంఅండ్‌హెచ్‌వో డా. యం. సుహాసిని, ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ కో%-%ఆర్డ్‌నేటర్ డా. జె. సుమన్, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం-ఎంపీపీ ప్రసన్న రాణి

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎంపీడీవో




**మైలవరం,జూన్ 17 (వార్తాప్రభ) :** ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపీడీవో పి.అనురాధ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ ప్రసన్న రాణి మాట్లాడుతూ సమస్యలు ఉంటే సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని కోరారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి, నివేదికలను సభలో సభ్యులకు వివరించారు.ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్, ఐసిడిఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చంద్రాల, వ్యవసాయం, విద్యుత్ శాఖ, వెలుగు పథకం, వెటర్నరీ తదితర శాఖ అధికారులు నివేదికలను సభలో వివరించారు.ఈ సమావేశంలో ఎంపిటిసి లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీ సమావేశంలో బదిలీ పై వెలుతున్న వారికి ఘనంగా సన్మానం



**పెనుగంచిప్రోలు,జూన్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎం.పి.పి మార్క పూడి గాంధీ అధ్యక్షతన నిర్వహించటం జరిగినది.ఈ సమావేశంలో ఎంపీపీ గాంధి మాట్లాడుతూ అన్ని శాఖల పై సమీక్షా చేయట మైనది .ఈ సమావేశం లో మండల పరిషత్ అబివృద్ధి అధికారి జి. శ్రీను , మండల పరిషత్ ఏవో సిద్దా రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి. శ్రీనివాసరావు (వాసు), ఆస్పిరేషనల్ బ్లాక్స్ కోర్డినేటర్ మోహన్ సందీప్ , మరియు అన్ని శాఖల మండల అధికారులు, వారి యొక్క శాఖ పరమైన విషయాలను సమావేశంలో తెలియజేయటమైనది. వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు మరియు పంచాయతి కార్యదర్శులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.మండలపరిషత్ కార్యాలయం లో అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పి.భానుప్రసాద్ ఈ కార్యాలయం నుండి జి. కొండూరు మండలానికి బదిలీ అయినందున వారిని అలాగే ఎన్ఎస్ పీ శాఖ లో ఏ ఈ గోపాల్ నాయక్ జగ్గయ్యపేట కు బదిలీ అయినందున, అలాగే డిప్యూటీ ఎంపీడీఓ గా పెనుగంచిపోలు మండలానికి వచ్చిన కేవీ సుబ్బారావు ని ముగ్గురిని మండలపరిషత్ తరుపున ఘనంగా సన్మానం చేయడమైనది.

# ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల హామీల అమలు : యార్లగడ్డ

## -తల్లికి వందనం పై విష ప్రచారం దారుణం



**హనుమాన్ జంక్షన్/గన్నవరం,జూన్ 17 (వార్తాప్రభ) :** ఎన్నికల హామీలను ప్రాధాన్యత క్రమంలో తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్కూళ్లు తెరిచే నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూలు బ్యాగులు అందజేయడంతో పాటు తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నప్పటికీ వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేసిన ఘనత దేశంలోనే తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒకటో తరగతి విద్యార్థి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఈ పథకాన్ని అందిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,700 కోట్లు కేటాయించినట్లు యార్లగడ్డ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ అమ్మవొడి పథకాన్ని అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థికి ఇస్తూ కేవలం 42 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని అందించారని, ఈ విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేశారని విమర్శించారు. తల్లికి చెల్లికి గౌరవం ఇవ్వలేని వ్యక్తి తల్లికి వందనం కార్యక్రమం పై అవాకులు చవాకులు పేలటం దారుణమన్నారు. తల్లికి వందనం కార్యక్రమం పై వైసీపీ అధ్యక్షుడితో సహా పేటీఎం బ్యాచ్ చేస్తున్న విష ప్రచారాన్ని యార్లగడ్డ ఖండించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులు ఎదురు చూస్తూ ఉండేవారని గుర్తుచేశారు. విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు కోడిగుడ్లలో సైతం కమిషన్ దండుకున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపచేయటం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడటం లేదన్నారు. గత ప్రభుత్వము కన్నా తమ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల రూపంలో ఏడాదికి రూ. 13వేల కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికిరూ. 6,500కోట్లు, మత్స్యకార భరోసా పథకానికి రూ. 150 కోట్లు నిధులు అదనంగా ఇవ్వడంతో పాటు కొత్తగా ఏడాదికి మూడు సిలిండర్లు పథకానికి రూ. 2,600కోట్లు చొప్పున ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నట్లు యార్లగడ్డ గణాంకాలతో సహా వివరించారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్ల అరాచక పాలనతో అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూనే, సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# టిడిపి సంస్థాగత ఎన్నికలు త్వరగా ఏర్పాటు చేయాలి - నియోజకవర్గ పరిశీలకులు గోపు సత్యనారాయణ



**పెడన,జూన్ 17 (వార్తాప్రభ) :** స్థానిక నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు సంస్థా గత ఎన్నికలు సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పెడన నియోజక వర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ తెలుగుదేశ%శీ% పార్టీగ్రామ కమిటీ లు , బుత్ కన్వీనర్ , కో- కన్వేనర్, క్లస్టర్ కన్వీనర్ ,క్లస్టర్ కో- కన్వీనర్ అలాగే అనుబంధ సంస్థ కమిటీలన్ని కూడా ఏర్పాటు చేసి త్వరితగిన పూర్తి చేయాలనీ ఆదేశించ డం జరిగింది.. .మండల పరిశీలకులు గా వచ్చినవారు ప్రతి గ్రామంలో టీడీపీ లీడర్స్ తో మరియు కార్య కర్తలతో సదరు సమావేశం ఏర్పాటుచేసి అన్ని కమిటీ లు పూర్తి చేయాలి అని గోపు సత్యనారాయణ వ్యక్తం చేశారు..ఈ సమావేశంలో పెడన మండల పార్టీ ప్రెసిడెంట్ శలపాటి వీర ప్రసాద్ , గూడూరు మండల పార్టీ ప్రెసిడెంట్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి , పెడన టౌన్ పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీర బాబు , కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు, బంటుమిల్లి మండల పరిశీలకులు కొల్లూరి వెంకటేస్వరావు , గూడూరు మండల పరిశీలకులు ఇనమపూడి భానుప్రకాష్, కృతివెన్ను మండల పరిశీలకులు శొంఠి శివ ప్రసాద్ , పెడన మండల పరిశీలకులు మాచివరపు ఆదినారాయణ, పెడన పట్టణ పరిశీలకులు తలశిల స్వర్ణలత , పెడన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్,బంటుమిల్లి మండల డీసీ చైర్మన్ బొర్రా కాశి మొదలగు వారు పాల్గొన్నారు.

# సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ

(మొదటిపేజీ తరువాయి)

మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్రలో సర్క్యులర్ ఎకానమీ కోసం అందిస్తున్న ప్రోత్సాహకాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**సర్క్యులర్ ఎకానమీ ప్రయోజనాలు :** రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్థంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనా. అలాగే మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చు. మరో వైపు ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. 10 వేల మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభిస్తుంది. దీంతోపాటు పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీనికి తోడు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. కర్బన వాయు వుల విడుదల తగ్గుతుంది. భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చు.

# నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్!

(మొదటిపేజీ తరువాయి)

శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్-26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది

**ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:** జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టడం గమనార్హం. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది.

# 63 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్

- నా జీవితం ప్రజా సేవకే అంకితం.. పేదరికంపై నిరంతర పోరాటం
- పేదరికం చదువుకు అడ్డుకారాదు
- పాలకునిగా కాదు.. సేవకునిగా పనిచేస్తా
- పండుగలా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన అధికారులు, కూటమి పార్టీ నాయకులు,ప్రజలు.





**రామచంద్రపురం,జూన్ 17 (వార్తాప్రభ) :** నా ఈజీవితం ప్రజా సేవకే అంకితం.. పాలకునిగా కాకుండా సేవకునిగా ప్రజలుకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, పేదరికంపై నిరంతరం పోరాటం చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి సుభాస్ జన్మదిన వేడుకలు వెంకటయపాలెంలోని పేపకాయల బాబ్జి కళ్యాణ మండపంలో పండుగలా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి అభినందనలు తెలియజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున తరలివచ్చి తన అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన పట్ల ప్రేమాభిమానాలు చూపించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హోదా తనకు అలంకారం కాదని, ప్రజలకు సేవ చేసుకొనే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను అన్నారు. పేదలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పి 4 కార్యక్రమం ప్రవేశ పెట్టిన సీఎం ఆశయం మేరకు 63 మంది పిల్లలను దత్తత తీసుకొని, ఉన్నత చదువులు చదివించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని నిండు సభలో ప్రకటించారు. పేదరికం వల్ల ఏ ఒక్కరు చదువు ఆగకూడదని, తన పిలుపుకు స్పందించి పేద విద్యార్థుల చదువు కోసం దాతలు రూ. 20 లక్షల రూపాయలు విరాళం అందించడం ఆనందకరమన్నారు. పేదరికం నిర్మూలన, నిరుద్యోగం నిర్మూలను, ఉపాధి కల్పన తన లక్ష్యమన్నారు. తన జన్మదిన పురస్కరించుకొని 63 మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో హృదయ సంబంధిత హాస్పిటల్ నిర్మాణం కోసం ఉప్పు మిల్లి గ్రామానికి చెందిన యాళ్ల కుటుంబ సభ్యులు సుమారు 50 లక్షల విలువచేసే 50 సెంట్లు స్థలం దానం ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే 8 మందికి బడ్డీ కొట్లు, ఇద్దరు నిరుపేదలకు ఇల్లు కట్టించే బాధ్యత, ఎనిమిదికి హార్ట్ ఆపరేషన్లు చేయించేందుకు నిర్ణయం తీసుకున్నాను అన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా భవిష్యత్తు ప్రణాళిక చేపట్టానన్నారు. అలాగే రామచంద్రపురం శిరోముండనం బాధితుడుకి కుల సర్టిఫికెట్ ఇప్పించామని, అలాగే ఇల్లు కట్టించి ఇస్తామన్నారు. సిఎస్ఆర్ నిధులతో త్వరలో రామచంద్రపురంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం చేపడతామన్నారు. సమాజ సేవలో, సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవకే తన జీవితం అంకితమని వెల్లడించారు. అనంతరం దత్తత తీసుకున్న పిల్లల సమక్షంలో మంత్రి సుభాష్ కేకు కోసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188